# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 09 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 353 | పేజీలు 09 | వెల : 6/-


## ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో..
# స్కిల్ యూనివర్సిటీ

- గచ్చిబౌలి ప్రాంగణంలో ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలన్న సీఎం రేవంత్
- వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- 24 గంటల్లోనే తగిన నిర్ణయం తీసుకుంటాం
- వర్సిటీ ఏర్పాటు వ్యవహారాల పర్యవేక్షణకు..
- నోడల్ డిపార్ట్‌మెంట్‌గా పరిశ్రమల శాఖ రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ఒకటి రెండు రోజుల ముందుగానే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని అధికారులతోపాటు, పారిశ్రామికరంగ ప్రముఖులకు సూచించారు. ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం 24 గంటల్లోనే ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన స్కిల్ యూనివర్సిటీ అంశంపై సోమవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతోపాటు పారిశ్రామికవేత్తల అభిప్రాయాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఐటీ కంపెనీలతోపాటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ-సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని సీఎం పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువు విధించుకుని ప్రతిపాదనలను రూపొందించాలని, అసెంబ్లీ సమావేశాలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున.. ప్రతి ఐదు రోజులకోసారి సమావేశం కావాలని అన్నారు. సమీక్ష సమావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను సీఎం రేవంత్ పరిశీలించారు.

### ఐఎస్‌బీ తరహాలో ప్రత్యేక బోర్డు..

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకుగాను.. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలో ఒక ప్రత్యేక బోర్డును

మిగతా 9లో..

# 35 కార్పొరేషన్లకు
# కొత్త చైర్మెన్ల నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నామినేటెడ్ పదవుల భర్తీపై గత మూడు నెలలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. పలు కార్పొరేషన్లకు ఛైర్మెన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మార్చి 15నే జీవో విడుదలైంది. ఆ వెంటనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఛైర్మెన్లు బాధ్యతలు చేపట్టలేదు. ఎన్నికల దృష్ట్యా ఆగిన నియామకపు ఉత్తర్వులను ప్రభుత్వం తాజాగా సోమవారం విడుదల చేసింది. తమకు కూడా నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ నేతలు ఎన్నికల అనంతరం పట్టుబట్టారు. కార్పొరేషన్ ఛైర్మెన్లలో కొందరిని మార్చాలంటూ సీనియర్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 60కి పైగా కార్పొరేషన్లు ఉన్నప్పటికీ మొదటి దశలో 35 సంస్థల ఛైర్మెన్లను మాత్రమే నియమించామనీ, మిగతా వాటికి నియమించేటప్పుడు అందరికి న్యాయం చేస్తామని అధినాయకత్వం వారిని బుజ్జగించింది. మొదటి నుంచి పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారందరికీ అవకాశ కల్పిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. ఈ నేపథ్యంలో తీవ్ర తర్జన భర్జనల అనంతరం ఎట్టకేలకు సోమవారం ప్రభుత్వం జీవోను బహిరంగపరిచింది. కాగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రెండు సంవత్సరాలు వీరు పదవిలో కొనసాగనున్నారు. రెండ్రోజుల్లో కొత్త ఛైర్మెన్లందరూ బాధ్యతలు స్వీకరించనున్నారని చేరనున్నట్టు సమాచారం.

### పార్టీ విధేయులకు ప్రాధాన్యత

నామినేటెడ్ పదవుల భర్తీలో పార్టీ విధేయులకు అధిష్టానం ప్రాధాన్యత ఇచ్చింది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో, సామాజిక సమీకరణాల దృష్ట్యా సీట్లు రానివారికి, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటు పడిన వారికి పదవులను కట్టబెట్టింది. కాంగ్రెస్ సీనియర్ లీడరైన పొదెం వీరయ్య భద్రాచలంనుంచి పోటీ చేసి ఓడి పోయారు. బీఆర్ఎస్ హయాంలో అనేక ప్రలోభాలకు గురి చేసినా పార్టీని వీడలేదు. అయనకు అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా అవకాశం దక్కింది. నల్లగొండ ఎంపీ, సూర్యపేట ఎమ్మెల్యే టికెట్లు ఆశించి భంగపడ్డ పటేల్ రమేశ్‌రెడ్డిని పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పదవి వరించింది. పదేండ్ల పాటు ఎలాంటి పదవులు లేకున్నా పార్టీని వీడకుండా ఉన్న పలువురు సీనియర్లకు చైర్మెన్లుగా అవకాశం దక్కింది.

**కార్పొరేషన్ ఛైర్మెన్ల వివరాలు**

**క్రసంఖ్య కార్పొరేషన్ ఛైర్మెన్**

1). పర్యాటక అభివృద్ధి సంస్థ పటేల్ రమేశ్‌రెడ్డి
2). అటవీ అభివృద్ధి సంస్థ పొదెం వీరయ్య
3). పారిశ్రామిక అభివృద్ధి సంస్థ నిర్మలాజగ్గారెడ్డి
4). రాష్ట్ర సహకార సంఘం మానాల మోహన్‌రెడ్డి
5). రాష్ట్ర గిడ్డంగులు సంస్థ రాయల నాగేశ్వరరావు
6). ముదిరాజ్ కార్పొరేషన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్
7). మత్స్యసహకార సమాఖ్య మెట్టు సాయికుమార్
8). రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఎండీ.రియాజ్
9). ఎస్టీ కార్పొరేషన్ బెల్లయ్య నాయక్
10). ఆర్యవైశ్య కార్పొరేషన్ కాల్వ సుజాత
11). పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఆర్. గురునాథ్‌రెడ్డి
12). సెట్ విన్ ఛైర్మెన్ ఎన్. గిరిధర్‌రెడ్డి
13). ఎంబీసీ కార్పొరేషన్ జె. జైపాల్
14). కనీస వేతనాల సలహా బోర్డు జనక్ ప్రసాద్
15). నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఎం.విజరుబాబు
16). హస్త కళల అభివృద్ధి ఛైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ
17). విత్తనాభివృద్ధి సంస్థ ఎస్. అన్వేష్‌రెడ్డి
18). ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ కాసుల బాలరాజు
19). ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ జంగా రాఘవరెడ్డి
20). ఖనిజాభివృద్ధి సంస్థ అనిల్ ఎర్రవాత్
21). వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ అయిత ప్రకాశ్‌రెడ్డి
22). సాంకేతిక సేవల అభివృద్ధి సంస్థ మన్నె సతీష్‌కుమార్
23). పట్టణ ఆర్థిక అభివృద్ధి సంస్థ చల్లా నర్సింహారెడ్డి
24). శాతవాహన పట్టాణాభివృద్ధి సంస్థ కె.నరేందర్‌రెడ్డి
25). కాకతీయ పట్టాణాభివృద్ధి సంస్థ ఈ.వెంకటరామిరెడ్డి
26). రహదారి అభివృద్ధి సంస్థ మల్‌రెడ్డి రామిరెడ్డి
27). తెలంగాణ ఫుడ్స్ ఎం.ఎ.ఫహీమ్
28). మహిళా సహకార అభివృద్ధి సంసథ బి. శోభారాణి
29). వికలాంగుల కార్పొరేషన్ ఎం.వీరయ్య
30). తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కె. శివసేనారెడ్డి
31). సంగీత నాట్య అకాడమీ అలేఖ్య పుంజాల
32). ఎస్సీ కార్పొరేషన్ ఎన్.ప్రీతం
33). బీసీ కార్పొరేషన్ నూతి శ్రీకాంత్
34). గిరిజన కార్పొరేషన్ కె.తిరుపతి
35). మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మెన్ ఎంఏ. జబ్బార్

# ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రదాడి

**కథువా/జమ్మూ:** జమ్మూ కాశ్మీర్ కథువా జిల్లాలోని మారుమూల మాచెడి ప్రాంతంలో సోమవారం ఉగ్రవాదులు సైనిక సిబ్బంది వాహనంపై మెరుపు దాడి చేయగా ఐదుగురు సిబ్బంది మరణించగా మరో ఆరుగురు గాయప డినట్లు అధికారులు తెలియజేశారు. కథువా పట్టణానికి 150 కిమీ దూరంలో ని లోహాయి మల్హార్‌లో బద్నోటా గ్రామం సమీపాన సోమవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటలకు మామూలు పహరాలో ఉన్న సైనిక వాహనాలు ల క్ష్యంగా ఉగ్రవాదులు ఒక గ్రనేడ్ విసిరి, కాల్పులు జరిపారు. భద్రత సిబ్బంది ఎదురు కాల్పులు జరిపారని, కానీ ఉగ్రవాదులు సమీపంలోని అడవిలోకి పారిపోయారని అధికారులు చెప్పారు. ఈ కాల్పుల్లో మొత్తం 10మంది సైనిక సిబ్బంది గాయపడగా వారిలో ఐదుగురు ఆసుపత్రిలో మరణించినట్లు అధికా రులు తెలిపారు. వచ్చినప్పుడు ఉగ్రవాదులు, భద్రత బలగాల కు మధ్య కాల్పుల పోరు సాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉగ్రవాదు లను మట్టుబెట్టడానికి అదనపు బలగాలను ఆ ప్రాంతానికి పంపినట్లు, వారు ఇటీవల సరిహద్దు మీదుగా చొరబడి ఉందవచ్చునని, వారి ఎగువ ప్రదేశాల కు వెళ్లారని అధికారులు వివరించారు. 'గాయపడిన నలుగురు ట్రూపర్లు ఉగ్ర వాదుల గ్రనేడ్ దాడికి, కాల్పులకు గురైన వాహనంలో ఉన్నారు' అని అధికారి ఒకరు తెలిపారు. గాయపడిన ఆరుగురు చికిత్స పొందున్నట్లు తెలిపారు. కాగా, గడచిన రెండు వారాల్లో కథువా జిల్లాలో ఇది రెండో పెద్ద ఘటన.

# సిఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్సీ చల్లా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో ఎమ్మెల్సీ చల్లా భేటీ అయ్యారు. ఇటీవల పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో సిఎంతో చల్లా భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలో చల్లా కూడా హస్తం తీర్థం పుచ్చుకోబోతున్నారంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమస్యలపై చల్లా, సిఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీంతోపాటు రాయచూర్ నుంచి శ్రీశైలం వరకు రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయాలని, ఆర్డీఎస్ కింద రిజర్వాయర్లు, నెట్టెంపాడు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని చల్లా సిఎం రేవంత్‌ను కోరారు. గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల వారికి కర్నూల్ ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ వర్తింపజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వారం, పది రోజులుగా అలంపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజేయుడు, ఆ పార్టీ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డిలు కాంగ్రెస్‌లో చేరతారని హస్తం పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం మహబూబ్ నగర్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో వీరిద్దరూ కాంగ్రెస్‌లో చేరతారని పిసిసి వర్గాలు పేర్కొన్నాయి.

# 16వ తేదీలోగా అఫిడవిట్లు ఇవ్వండి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంపై జస్టిస్ పి.సి.ఘోష్ కమీషన్ విచారణను మరింత పకడ్బందీగా చేపట్టింది. సోమవారం ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన పంప్‌హౌస్ ఇంజనీర్లను విచారించింది. అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి నుంచి చీఫ్ ఇంజనీర్ స్థాయి వరకూ లక్ష్మీ, సరస్వతి, పార్వతి పంప్‌హౌస్‌లకు చెందిన మొత్తం 14మంది ఇంజనీర్లు కమీషన్ ముందు హాజరయ్యారు. కంపెనీల ప్రతినిధులు కూడా విచారణకు హాజరు కాగా వారినుంచి అవసరమైన వివరాలను సేకరించింది. అన్ని అం శాలకు సంబంధించి అఫిడవిట్ల రూపంలో దాఖలు చేయాలని కమీషన్ ఆదేశించింది. ఈ నెల 16వరకు ఇందుకు గడువు ఇస్తున్నట్టు తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు ఆనకట్టలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, తదుపరి సాక్ష్యాల నమోదుకు సిద్ధమవుతోంది. నీటి పారుదల శాఖ ఇంజినీర్లతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి వచ్చిన అఫిడవిట్లను ప్రస్తుతం విశ్లేషిస్తున్నారు. ఆ తర్వాత అందులోని అంశాల ఆధారంగా



నోటీసులు జారీ చేసి సాక్ష్యాలు నమోదు చేస్తారు. అనంతరం బహిరంగ విచారణ ప్రక్రియ నిర్వహించనున్నారు. విచారణ ప్రక్రియలో భాగంగా కమిషన్ ముందు హాజరైన వారిలో లక్ష్మీ, సరస్వతి, పార్వతీ పంప్‌హౌస్‌లకు చెందిన ఇంజినీర్లు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు. వారి నుంచి అవసరమైన వివరాలు, సమాచారం తీసుకున్న కమిషన్, వారిని కూడా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో ఇచ్చిన నివేదికను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కమిషన్‌కు అధికారికంగా సమర్పించింది. నివేదికను పరిశీలించిన తర్వాత అందులోని అంశాల ఆధారంగా కాగ్ అధికారులను పిలిచి పూర్తి వివరాలను తీసుకునే ఆలోచనలో కమిషన్ ఉంది. కమిషన్‌కు సహాయకారిగా ఉండేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కూడా మూడు ఆనకట్టలకు సంబంధించి తమ అధ్యయన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్‌కు సమర్పించారు. అటు తుది నివేదిక ఇవ్వాలని ఎన్డీఎస్‌ఏ నిపుణుల కమిటీ, విజిలెన్స్ విభాగాన్ని కమిషన్ మరోమారు ఆదేశించింది. కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా కమిషన్ ఆదేశించింది. ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో పాటు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని దస్త్రాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కమిషన్ ఇటీవల ఆదేశించింది. రెండు వారాల్లోగా

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-07-2024


## రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తమపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు సరికావని తప్పుడు ప్రచారం మానుకోవాలని డాక్యుమెంట్ రైటర్ లు హెచ్చరించారు. సోమవారం బోధన్ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ వృత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని అన్నారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు సహాయ సహకారాలు అందజేస్తున్న తమపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కు ప్రతి డాక్యుమెంట్ కు వంద రూపాయలు చెల్లించాలని చేస్తున్న డిమాండ్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఇండ్ల స్థలాలు,ఇండ్లు విక్రయాలు మాత్రమే జరుగుతున్నాయని అందువలన తగిన ఆదాయం తమకు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమయం లో రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తమకు డాక్యుమెంట్ కు వంద రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో హరికాంత్ చారి,అబ్దుల్ హమీద్,నాగేశ్వర్ రావు,మాక్సుద్, మురళి,అఖిల్,పూర్ణ,నిలకంఠం, సందీప్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 105 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు,డీపీఓ తరుణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు జరుపుతూ,సమస్యలను పరి ష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## డి. శ్రీనివాస్‌కు శ్రద్ధాంజలి ఘటించిన బిసి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్థానిక మున్నూరు కాపు సంఘం ప్రగతి నగర్ లో ఇటీవల మృతి చెందిన మాజీ మంత్రి డి. శ్రీనివాస్ కు బిసి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి. శ్రీనివాస్ జిల్లాకు చేసిన ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, ధర్మపురి సురేందర్, బిసి ఉద్యోగ సంఘం నాయకులు ఆకుల ప్రసాద్, చిట్టి నారాయణరెడ్డి, కరిపె రవీందర్, చంద్రమోహన్, ప్రభాకర్, బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. రవి కుమార్, కొట్టూరు రమేష్, విజయ్ కుమార్, రమణస్వామి, బసవ తదితరులు పాల్గొన్నారు.

## గుడి తలుపులు ధ్వంసం..





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

గుడి తలుపులు ధ్వంసమైనఘటన సోమవారం వెలుగు చూసింది. మాక్లూర్ మండల కేంద్రములో గల రేణుక ఎల్లమ్మ మందిరం తలుపులు,గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.ఆదివారం ఉదయం ఎప్పటిలాగానే మల్లేష్ గౌడ్,పూజ చేయానికి వెళ్లె సరికి, మందిరం ముఖద్వార తలుపుల గొళ్ళెం పగకగొట్టి యుండడముతో మాక్లూర్ గౌడస్తులకు ఈ విషయం తెలియజేశారు. గౌడ కులస్తులు ఆలయానికి చేరుకొని,ఈ విషమై స్థానిక పోలిస్టేషన్ లో పిర్యాదు చేశారని కుల పెద్దలు తెలిపారు. ఆలయములో ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని వారు తెలిపారు.ఈ ఆలయములో ఇంతకు మునుపు దొంగలు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి అమ్మవారినగలు ఇతరత్ర వస్తువుకు దొంగలించారు.ఈలాంటి ఘటనలు జరగడం 3వ సారి. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగిందని, సోమవారం ఉదయం చూసే సరికి ఈ సంఘటన జరిగినట్లు గౌడ కులస్తులు తెలిపారు.నందిపేట్ నిజామాబాద్ వెళ్లె మెయిన్ రోడ్డుప్రక్కనే, ఈ రేణుక ఎల్లమ్మ దేవాలయం యున్నది,దీనిప్రక్కన పెద్దమ్మతల్లి,భీముని గుడి యున్నాయని,వీటిలో కూడా గుర్తు తెలియని దొంగలు ఇంతకుమునుపు చేతి వాటం ప్రదర్శించి అమ్మవారి నగలు ముక్కుపుడకా,ఎత్తుకెళ్లారని, దీనివలన పోలీసులు నిఘాపెంచి, ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**గ్రామీణ ప్రాంతాల ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యం**

**ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తుల స్వీకరణ**

**వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించే అవకాశం**

**గొప్ప ఆవిష్కరణలు అన్నింటికి ఆగస్టు 15న అవార్డుల ప్రధాన ఉత్సవం**

**ఆవిష్కర్తలు 9100678543 నంబర్ కు వాట్సప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు**

**సమర్పించే వీడియోలు, ఇతర వివరాలను పంపేందుకు 9441191829 నెంబర్ కు సంప్రదించాలి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ఇంటింటా ఇన్నోవేటర్ - 2024 కార్యక్రమం పోస్టర్ ను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవిష్కరించారు.ప్రతి ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు.సరికొత్త ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తూ, ఆవిష్కర్తలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోందని అన్నారు.అన్ని వర్గాలకు చెందిన ఆవిష్కర్తలు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు,వారి వినూత్నమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమ ర్పించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది మరింత విస్తృత స్థాయిలో చేపట్టనున్నారని తెలిపారు.ఇప్పటి వరకు అత్యంత విస్తృతమైనదిగా ఉండబోతోందని అన్నారు.ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో గొప్ప ఆవిష్కరణలు అన్నింటికి ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుందన్నారు. గ్రామీణ ఆవిష్కర్తలను సాధికార పరచడంపై దృష్టి సారించి, ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, మూడు వేల పైచిలుకు గ్రామ పంచాయతీలతో నిమగ్నమవ్వాలని,తద్వారా కోటి మందికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నారని కలెక్టర్ వెల్లడించారు.ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తున్నారని తెలిపారు.ఇన్నోవేషన్ మిత్రాలుగా మూడు నెలల కాలానికి (జులై-సెప్టెంబర్ 2024) ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసే ఈ మిత్రాలు, జిల్లా అధికారులు, ఎన్జీఓలు,పౌర సమాజ సంస్థలు,గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను తెలియజేస్తూ సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావటమే ఈ కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు.ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అను కూలంగా ఉండేలా రూపొందించబడిందని అన్నారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 నెంబరుకు పంపించవచ్చని సూచించారు. దరఖాస్తులో పేరు,వయసు, ఫోటో,వృత్తి,గ్రామం,మండలం, ఆవిష్కరణ పేరు 100 పదాలకు మించకుండా ఆవిష్కరణకు సంబంధించిన వివరణ తప్పని సరిగా పొందుపర్చాలని తెలిపారు. ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ పనితీరును ప్రదర్శించే రెండు వీడియోలు, అవసరమైన ఇతర మీ వివరాలు పంపించాలని అన్నారు. ఈ ఏడాది ఆగస్టు 3వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని, అదనపు సమాచారం కోసం సెల్ నెంబర్ 9441191829 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు.

## 15న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం**

**జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్రావు పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని,ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం నిర్ణయించిందని జిల్లా అధ్యక్షుడు కే.రామ్మోహన్రావు తెలిపారు.ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను తక్షణమే విడుదల చేయాలని,నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పోరేట్,ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించాలని,డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సిర్పా హనుమాన్లు తెలిపారు.30% ఫిట్మెంట్ తో పే డివిజన్ కమిషన్ ని విడుదల చేయాలని,ఇంకా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని కార్యవర్గం తీర్మానించిందన్నారు.ఈ సమావేశంలో




జిల్లా ప్రధాన కార్యదర్శి సుదం మధుసూదన్,జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ,లావు వీరయ్య,బట్టి గంగాధర్,భోజరావు,బన్సీలాల్,రాజేందర్,రాధాకృష్ణ,ప్రసాదు,పురుషోత్తం,బోధన్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణారావు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బాబా గౌడ్, లింగయ్య పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థులపై పడుతున్న అధిక పుస్తకాల బరువును తగ్గించండి

**జిల్లా కలెక్టర్ ను వినతిలో కోరిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

**విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలల్లోనే రాక్స్, సెల్ఫ్ లను ఏర్పాటు చేయాలి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులపై పుస్తకాలతో అధిక బరువు మోపడాన్ని తగ్గించాలని, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 22 నిబంధనలను ప్రైవేటు పాఠశాలలు అమలు చేసే విధంగా చూడాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలో జిఓ నెంబర్ 22ను అమలు చేయాలని, దాంతో పాటుగా ప్రతి పాఠశాలలో ఫీజ్ స్ట్రక్చర్ బోర్డులు డిస్ప్లే చేయాలని, డిస్టిక్ ఫి రెగ్యులేటింగ్ బోర్డు చైర్మన్ గా జిల్లా కలెక్టరే వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ కమిటీలు రూపొందించాలని అన్నారు. అదేవిధంగా కొన్ని పాఠశాలలో జీవోలు విస్మరిస్తూ క్యాపిటల్ డొనేషన్ ఫీజుల పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పిలుస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో పుస్తకాల బరువు పెరగడంతో విద్యార్థుల సౌకర్యార్థం కోసం సెల్ఫ్ లేదా రాక్స్ ఏర్పాటు చేయాలని పాఠశాలలకు జీవో జారీ చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని దాంతో పాటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్, యూనివర్సిటీ నాయకులు దినేష్, నగర ఉపాధ్యక్షుడు ఆజాద్ పాల్గొన్నారు.

## టర్మినేట్ ఉత్తర్వును తాత్కాలికంగా నిలుపుదల చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లు 11మందిని టర్మినేట్ చేస్తూ డీఈఓ ఇచ్చిన ఉత్తర్వును తాత్కాలికంగా నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లలో 61 సంవత్సరాలు నిండిన వారిని తొలగించాలని సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్.ఎస్.ఏ) అధికారులు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని, ఇతర కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్ల లాగే రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఈ. వి.నరసింహారెడ్డి, ఐఏఎస్ కు శనివారం యూనియన్ రాష్ట్ర కమిటీగా వినతిపత్రం ఇచ్చామన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి, రెండు మూడు రోజుల్లో ఎస్.ఎస్.ఏ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కావున జిల్లాలో 61 సంవత్సరాలు నిండినాయని 11 మంది కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లను టర్మినేట్ చేస్తూ డీఈవో ఇచ్చిన ఉత్తర్వులను తాత్కాలికంగా నిలుపుదల చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేసేటప్పుడు రిటైర్ అయ్యే వారి కుటుంబ సభ్యులకే అవకాశం ఇవ్వాలని, నియామకాల్లో పూర్తి పారదర్శకతను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది రమ, లక్ష్మి, రుక్మ, సాయమ్మ, సునీత, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి



**రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హొందాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాహెర్బిన్ హంధాన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఎల్లప్పుడూ పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించిన వ్యక్తి వైయస్సార్ అని, వైయస్సార్ లేని లోటు ఎవరు తీర్చలేనిదాని ఆయన అన్నారు. మరి ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాకు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, జిల్లాలో విద్యార్థుల కోసం తెలంగాణ యూనివర్సిటీ ఆయన హయాంలోని నిర్మించడం, అదేవిధంగా మెడికల్ కళాశాల ఆయన ఆయంలోనే వచ్చిందని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా గుత్పా, అల్లి సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయన హయాంలోని రావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మరి ముఖ్యంగా జిల్లాతో ప్రత్యేక అనుబంధంలో భాగంగా రాజశేఖర్ రెడ్డి ఆయన పుట్టినరోజును నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఒకసారి జరుపుకోవడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. జిల్లాకు రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉందని ఆయన గుర్తు చేశారు. అతిపిన్న వయసులోనే రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులై కాంగ్రెస్ పార్టీకి దశ దిశ చూపిన వ్యక్తి అని, ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగే అభివృద్ధి పనులు చేసిన వ్యక్తి అని తాహెబ్బిన్ హొందాన్ అన్నారు. కావున ప్రతి ఒక్కరూ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణురాజ్, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి విపుల గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, బీసీ సెల్ అధ్యక్షుడు నరేందర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చంద్రకళ, స్వామి గౌడ్, సాయిలు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-07-2024


# కొత్త జీవో వచ్చేవరకు పోరాటం ఆపేది లేదు

## అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు కైరి దేవగంగు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అంగన్వాడీ ఉద్యోగుల పోరాటంలో భాగంగా మూడో రోజు ధర్నా చౌక్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కైరి దేవగంగు, గౌరవ అధ్యక్షుడు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా పని చేసినటువంటి అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు, ఏప్రిల్ 31వ తేదీ లోపు 65 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ పట్టిస్తూ జీవో నెంబర్ 10ని విడుదల చేయడం జరిగిందని, దాని ప్రకారం టీచర్ కు లక్ష రూపాయలు, ఆయాకు 50,000 చెల్లిస్తూ జూలై 1 నుంచి విధులకు ఎవరు హాజరు కాకూడదని ఆదేశాలు ఇవ్వటం జరిగిందని అన్నారు. ఇది పూర్తిగా అంగన్వాడీ ఉద్యోగులను వంచించటమే అవుతుందని సెప్టెంబర్ నెలలో జరిగిన 24 రోజుల సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం అధికారుల సమక్షంలో అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లిస్తామని, అదేవిధంగా పెన్షన్ సదుపాయాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చి జీవో జారీ చేయకపోవడంతో ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పాత జీవనం అమలు జరపాలని ఆదేశించడం అంటే అంగన్వాడీ ఉద్యోగుల పోరాటాన్ని నీరుగా అర్చటమే అవుతుందని అన్నారు.అదేవిధంగా ఇంకెప్పుడు జరిగిన పోరాటం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడీ ధర్నా శిబిరాల వద్దకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో అంగన్వాడీ ఉద్యోగులకు 18 వేల వేతనం చెల్లిస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇవ్వటం జరిగిందన్నారు. తీరా ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఉద్యోగులకు ఇచ్చిన హామీని మరిచిపోవటం సరైంది కాదని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 10ని వెనక్కి తీసుకోవాలని, అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, గంగుబాయి, చిలుబై,ఆయా మండలాల రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చైర్మన్లుగా బాధ్యత స్వీకరించిన ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి

### ఘనంగా సన్మానించి అభినందించిన జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా విభాగాలలో చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా మాజీ ప్రభుత్వ ఈరవత్రి అనిల్ రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.అదేవిధంగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి విత్తన అభివృద్ధి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.ఈ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశవ వేణు, జిల్లా డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, మెండోరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం రెడ్డి తదితరులు హాజరై వారిని శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 28న ఊర పండుగ జరుపుకోవాలి

### సర్వ సమాజ్ అధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈనెల 28న ఊర పండుగ జరుపుకోవాలని సర్వ సమాజ్ అధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు.ఆషాడ మాసంలో అనవాయతిగా జరుపుకునే పండుగ సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ రోజున జరుపుకునే రోజున జరిగే ఊర పండుగ నాడు గురు పౌర్ణమి రావడం వల్ల మరుసటి ఆదివారం జులై 28న ఉర పండుగ జరుపుకోవాలని సర్వ సమాజ్ కమిటీ సమావేశంలో నిర్వహించిందని అధ్యక్షుడు, అర్బన్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ తెలిపారురు. కావున ప్రజలందరూ పెద్ద ఎత్తున జరిగే ఊర పండుగలో పాల్గొని అమ్మవారిల ఆశీర్వాదం పొందగలరని ఎండల లక్ష్మీనారాయణ కోరారు.

## బాస పోశెట్టి సేవలు అజరామరం

### అతిథిగా హాజరైన ప్రముఖ డాక్టర్ సూరి

### 26 మంది మహిళలకు చీరల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద ప్రజల కోసం పద్మశాలి కుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన బాస పోశెట్టి 23వ వర్ధంతి సభను మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ఐద్వా మహిళ సంఘం, బాసపోశెట్టి కుటుంబ సభ్యులు సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు.అతిథిగా హాజరైన డాక్టర్ సూరి మాట్లాడుతూ బాసపోశెట్టి పేదల వైద్యం కోసం 30 సంవత్సరాల క్రితమే గుండె జబ్బుల బారిన పడిన పేదల కోసం రెండు లక్షల రూపాయలు ప్రగతి హాస్పటల్ నకు విరాళంగా ఇచ్చారని,ఆ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములు ఆయ్యారన్నారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు దీకొండ యాదిగిరి, పులగం హనుమాన్లు, వెంకట నరసయ్య తదితరులు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం హాస్టల్ ను ప్రారంభించారని, చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఫీజులు కట్టేవారని అన్నారు.ప్రముఖ న్యాయవాది బాస రాజేశ్వర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటంతో పాటుగా తమ కుటుంబ సభ్యులందరికీ ప్రజల కోసం బ్రతకాలని ఉద్భోదించారన్నారు. బాస పోశెట్టి కుటుంబ సభ్యులు బాస ప్రకాష్, సరోజ, దక్ష, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత,ప్రధాన కార్యదర్శి సుజాత ఉపాధ్యక్షురాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పేద మహిళలకు 26 మందికి విలువైన చీరల పంపిణీ చేశారు.

# సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

### జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ లో

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



వాతావరణ మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలె అవకాశం ఉన్నందున, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కీటక జనిత వ్యాధుల నియంత్రణ కోసం సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ నీటి నిల్వలను తొలగించి పైపులైను లీకేజీలకు మరమ్మతులు చేయించి శుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని తాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ మిగతా అన్ని శాఖలతో సమన్వయం ఏర్పరచాలని, ముఖ్యంగా పంచాయతీరాజ్, రూరల్ వాటర్ సప్లై, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఫిషరీస్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, విద్యాశాఖ డిఆర్డిఏ, మున్సిపల్, పబ్లిక్ రిలేషన్ లాంటి శాఖలతో కోఆర్డినేషన్ కలిగి జిల్లాలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా మలేరియా, డెంగీ, చికన్ గున్యా లాంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలందరికీ విస్తృతంగా గ్రామస్థాయి నుంచి అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలో, కళాశాలల్లో అన్నింటిలో అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వసతిగృహాలు, గురుకులాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వారానికి రెండుసార్లు సందర్శించి విద్యార్థులందరినీ ఆరోగ్యపరీక్షలు చేసి చికిత్సలు అందించాలని సూచించారు. కీటకజనిత వ్యాధులతో పాటు డయేరియా నివారణకై ధీమాస ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. చిన్నారులు డయేరియాకు గురికాకుండా ఆరు శాఖలతో సమన్వయ పరచుకుని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్, జింక్ కార్నర్స్ ను ఏర్పాటు చేయాలని, రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ను, సరిపడా మందులను అందుబాటులో ఉంచుకొని ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా సీజనల్ వ్యాధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.పి పి టి స్ట్రాటజీ రక్షించుకోవడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, చికిత్స చేయడం వంటివి పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ మకరందు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, డీఐఓ డాక్టర్ అశోక్, డి ఆర్ డి ఓ సాయాగౌడ్, డిడబ్ల్యుఓ రసూల్ బి, విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరిగేషన్ సూపర్డెంట్ ఆఫీస్ ముందు లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల ధర్నా

### సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అలీ సాగర్ ,గుత్ప లిఫ్టి ఇరిగేషన్ లో పనిచేసే కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట లో గల ఇరిగేషన్ ఎస్.ఈ. ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎస్ ఈ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం ఇచ్చి తమ డిమాండ్లను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్ కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించకుండా మూడు, నాలుగు నెలల పాటు బకాయిలు పెడుతూ కార్మికులతో తీవ్రమైన మానసిక వేదనకు గురి చేస్తున్నారని సకాలంలో నెలనెలా వేతనాలు చెల్లించకపోవడం మూలంగా నిరంత పనిచేసిన కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని, బాధ్యతారహితమని ఇరిగేషన్ అధికారులు కూడా కార్మికుల విత్తనాల చెల్లింపు పై పట్టించుకోకపోవడం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం సరైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల అయినంత మాత్రాన వారి బాధ్యత తమది కాదన్నట్టుగా వివరించటం అధికారులు తప్పించుకోవటమే అవుతుందని వారు అన్నారు. వేతనాల గురించి కాంట్రాక్టర్ ను అడిగితే సంవత్సరంకు పైగా తమకు బిల్లులు రాలేదని, అందువలన వేతనాలు చెల్లించటం లేదని ఉన్నారని, కాంట్రాక్టర్ బిల్లులకి వేతనాలకి పొంతన పెట్టటం సరైనది కాదని వారు అన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలతో పాటు పీఎఫ్ ఈఎస్ఐ తట్టు కాంట్రాక్టర్ జరిగిన ఒప్పందం ప్రభుత్వ కాలపరిమితి ముగిసినప్పటికీ కొత్తగా టెండర్లు పిలవకపోవడం మూలంగా కార్మికులకు వేతనాలు పెరగటం లేదని వారు అన్నారు. అందువల్ల వెంటనే కొత్తగా టెండర్లను తెలిసి కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని లేనియెడల కార్మికులు సమ్మెకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల నాయకులు గణేష్, మైపాల్, కార్తీక్, బుచ్చన్న, సందీప్, ప్రవీణ్, అజయ్, నరేష్, కార్మికులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

### ముఖ్యమంత్రి సహాయ నిధి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన కటికాల నాగలక్ష్మి కిమంజూరైన 60,000, వేల్పుల గోపయ్యకు 54,000రూ.ల విలువగల 2 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోచింతకాని మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున,మత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు,బొల్లకొండ రామారావు,తిరుపతి కనకారావు,తిరుపతి రామ కోటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు,వలమల అప్పారావు,బండి ఉపేందర్,నర్సంశెట్టి శ్రీనివాసరావు,నర్సంశెట్టి దేవేంద్రరావు,వేల్పుల లింగయ్య,చిర్ర నారాయణ,నాగరాజు గోద ప్రసాద్, పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా జీవన భృతిని వెంటనే అమలు చేయాలి

### ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ

### రూ.4వేల జీవనభృతి కోసం కదం తొక్కిన బీడీ కార్మికులు

### నిజామాబాదులో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, సభ

### ఎరుపెక్కిన నిజామాబాద్ నగరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కార్మికులందరికీ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన దాని ప్రకారం రూ.4 వేల రూపాయల జీవన భృతి వెంటనే అమలు చేయాలని ఇఫ్టు రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సూర్య శివాజీ అధ్యక్షతన నిజామాబాద్ నగరంలో సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కృష్ణ మాట్లాడుతూ..,బీడీ పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదనీ, కార్మికులకు ఉపాధి కల్పించండి లేదా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవనభృతి యిచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత సర్కార్ కెసిఆర్ మనకు అనేక ఆంక్షలు విధించి, కార్మికులకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని ఆయన తెలిపారు. బీడీ పరిశ్రమను దెబ్బతీయానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం రకరకాల చర్యలను చేపట్టి సిగిరేటు కంపెనీలకు ఊడిగం చేస్తుందని ఆయన అన్నారు. మోడీ ఎన్నికల్లో ఉపాధి భద్రత, స్వదేశీ పరిశ్రమల పరిరక్షణ, ప్రతి ఏటా రెండు కోట్ల కొలువులు ఇస్తామని వాగ్దానాలు చేసి కార్మిక వ్యతిరేక విధానాలతో కార్పొరేట్ కంపెనీలకు సేవ చేసిందని ఆయన తెలిపారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చి కార్మిక హక్కులను కాల రాస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తెలంగాణ అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడలను అమలు చేయడం సాధ్యం కాదని తీర్మానం చేయాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పి. ఎఫ్, ఈఎస్ఐ చట్టాలను కార్మికులకు వర్తింప చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల మధ్య మత వివాదాన్ని సృష్టిస్తోందని ఆయన తెలిపారు.ఉపాధిని కాపాడండి లేదా తిండి పెట్టండి... ఆకుల పాపయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పాల్గొని మాట్లాడుతూ..., ఉపాధి అయిన కాపాడండి లేదా తిండి అయినా పెట్టండని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ మౌలిక సమస్యల పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు. భీడి పరిశ్రమలో ప్రధానంగా ఉన్న మహిళల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభకు ముందు నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి భారీ ప్రదర్శనగా ధర్నాచౌక్ వరకు చేరుకొని బహిరంగ సభగా మారింది.ఈ సభలో బీడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ భూమేశ్వర్, గౌరవాధ్యక్షుడు భూమన్న, ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్, పాల్గొని ప్రసంగించారు. యూనియన్ జిల్లా నాయకులు శివకుమార్, పద్మ, సుప్రియ, పోశెట్టి, బాలయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరీబాబు, అబ్దుల్,కళాకారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
09-07-2024



## 40 వేల రూపాయల చెక్కు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు బట్టి విక్రమార్క సిఫారసు మేరకు నాగులవంచ గ్రామానికి చెందిన గురజాల జకరయ్య కు 40 వేల రూపాయలు చెక్కును కంభం సునీతకు 30 వేల రూపాయలు చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వర్లు, గురజాల జయకుమార్ ,కంభం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేర న్యాయ చట్టాల అమలు తీరు పై అభిప్రాయ సేకరణ

### మినిస్ట్రీ ఆఫ్ హెూం అఫైర్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం
### సిడిఐటి హైదరాబాద్ డైరెక్టర్ రాజశేఖరన్ సమక్షంలో అధికారులతో సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ ఆధ్వర్యంలో నూతన నేర న్యాయ చట్టాల అమలు తీరుపై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నేర న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత,భారతీయ సాక్ష్య ఆధీనియం అనే చట్టాల అమలు తీరును పరిశీలించేందుకు మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ వారు (బి.పి.ఆర్.డి) బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, (ఎన్.సి.ఆర్.బి) నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, (సి.డి.టి.ఐ) సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్,ఐబి ఇంటిలిజెన్స్ బ్యూరోల ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి సిడిటిఐ హైదరాబాద్ డైరెక్టర్ రాజశేఖరన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కమిషనరేట్ కు విచ్చేసి వివిధ




శాఖల అధికారులతో చర్చించి వారి సందేహాలను, అభిప్రాయాలను సేకరించారు.ముందుగా సి డి టి ఐ డైరెక్టర్ రాజశేఖరన్.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ తో కలిసి ముందుగా నిజామాబాద్ జిల్లా న్యాయ అధికారి సునీత కుంచాలను ఇతర జిల్లా న్యాయ అధికారులను కలిసి నూతన న్యాయ చట్టాల అమలు తీరుపై సమగ్రంగా చర్చించారు.ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్,డిచ్పల్లి పోలీస్ స్టేషన్‌లను సందర్శించి ఎస్ హెచ్ ఓ లతో పాటుగా ఐటి కోర్ సిబ్బంది, పోలీసు స్టేషన్ రైటర్లతో చర్చించారు. ఆ తరువాత జిల్లా లోని వివిధ పోలీసు అధి కారులతో కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ లో నూతన నేర న్యాయ చట్టాల అమలు తీరుపై చర్చించారు. అదే విధంగా జిల్లాలో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, లాయర్లతో కూడా ఈ నేర న్యాయ చట్టాలపై అభిప్రాయపై సేకరణ చేశారు. అద విధంగా జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ లతో ఈ నేర న్యాయ చట్టాల పై అభిప్రాయాలను సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్ నుంచి వచ్చిన కుర్ర శ్రీనివాస్, రాజేష్ కుమార్ ఝ, సూరేపల్లి శ్రీనివాస్,వారి సిబ్బందితోపాటుగా నిజామాబాద్ బోధన్ ఆర్మూర్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, బస్వా రెడ్డి, సైబర్ క్రైమ్ ఏసిపి వెంకటేశ్వరరావు, సిసిఆర్బి ఏసిపి రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నారాయణ,జిల్లాలోని ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు, రైటర్లు,ఐటికోర్ సిబ్బంది,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపం టెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్,ఎక్సైజ్ పాల్గొన్నారు.

## దివంగత సీఎం వైఎస్ఆర్ సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్
### ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పగిళ్ళ నరేష్



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కేకు కట్ చేసి ఆస్పత్రిలోని గర్భిణీ స్త్రీలకు మరియు ఆసుపత్రి సిబ్బందికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్ గారు మాట్లాడుతూ వైఎస్ఆర్ చేసిన సేవలు మరువలేమని రైతులకు ఉచిత విద్యుత్,రుణ మాఫీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పేదలకు ఆరోగ్యశ్రీ 108 వంటి కార్యక్రమాలు చేసి ప్రజల మన్నువలు పొందిన మహా నాయకుడు వైఎస్సార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పగిళ్ళ నరేష్,వైఎస్సార్ అభిమాని బైకాని నరేందర్,యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగం కృష్ణ,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించాలి

### ఆర్డీవో కు వినతి పత్రం అందించిన రైతు సంఘం నాయకులు.



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రావినూతల, నారాయణపురం గ్రామాల రెవెన్యూ పరిధిలో పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ఉండి ధరణిలో తమ పేరు చూపించకుండా, ఎలాంటి ఆధారాలు లేని వారి పేరు మీద అదే సర్వే నెంబరు లో భూమి చూపిస్తుండటంతో పలువురు రైతులు ఇబ్బందులు పడుతున్నారని,అలాంటి ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం బోనకల్ తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన ఆర్డిఓ గుంటుపల్లి గణేష్ కు గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు, రైతు సంఘం నాయకులు చేబ్రోలు నరసింహారావు సిఐటియు నాయకులు గుగులోతు నరేష్ తో కలిసి వినతిపత్రం అందించారు. ధరణి సమస్యలపై రైతులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగినా కానీ వారి సమస్య పరిష్కారం కావడం లేదని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఆర్డీవో పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు వెంటనే న్యాయం చేయాలని, ఆ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

భారత కమ్యూనిస్టు పార్టీ కొదమూరు నక్కన బోయిన గంగమ్మ దశ దిశ కర్మకు హాజరై నివాళులర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ భర్త నక్కనబోయిన గురవయ్య మరియు గంగమ్మ తమ్ముడు గాడుదుల కోటయ్య నిజాయితీగల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తని వారికి పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని వారికి ధైర్యం చెప్పారు .ఈ కార్యక్రమంలో సిపిఐ స్టేట్ సమితి సభ్యులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు , జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జున్ ,బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు ,జిల్లా సమితి సభ్యులు కూచిపూడిరవి , ఎంపీటీసీ నారపోగు హేమ నాగార్జున , కొల్లి సీతయ్య , మాజీ సర్పంచ్ లు నక్కన బోయిన సుజాత కృష్ణ , పాతూరు లక్ష్మీ వెంకటేశ్వర్లు , కొదమూరు శాఖా కార్యదర్శి చల్లగుండ వెంకటేశ్వర్లు ,సారిక వెంకటేశ్వర్లు, నక్కన బోయిన శ్రీను, ఎస్ కే జానీమియా, చంద్రకాని వెంకన్న, కోటగిరి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్త పుల్లమ్మ మృతికి హెచ్‌వన్ఐఎన్‌టియుసి యూనియన్ సంతాపం



టైమ్స్ అఫ్ వార్త చింతకాని

రాపల్లి గ్రామం నందు విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్త జి పుల్లమ్మ మృతికి తెలంగాణ వైద్య ప్రజా మరియు ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ ఐ ఎన్ టి యు సి యూనియన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలియజేస్తూ తక్షణ సహాయం అందించారు ఆశా కార్యకర్త మరియు కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మృతి చెందితే ప్రభుత్వం మట్టి ఖర్చులు 20వేల రూపాయలు మరియు తక్షణం సహాయం అందించి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ వన్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ వేమిశెట్టి కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ విజయ కుమారి, ట్రెజరర్ ఎన్ సందీప్, బోనకల్ ఆశమండల కార్యదర్శి సరోజిని, యశోద, అంజలి, మమత, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఆర్జీలను అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణి వివిధ సమస్యలపై ప్రజల నుండి184 దరఖాస్తులు స్వీకరణ
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం తత్సారం చేయరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి సమస్యలు తీరుతాయని దూరప్రాంతాల నుంచి వస్తుంటారని వారి సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విషయంలో అధికారులు వాటిని పరిష్కరించాలని సూచించారు.ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించి వాటిని అధికారులకు అందచేశారు.ఈరోజు ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించి ( 48) దరఖాస్తులు రాగా,పెన్షన్ కు సంబంధించి (20) దరఖాస్తులు వచ్చాయని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు(47) దరఖాస్తులు,జీవనోపాధి సమస్యలపై (05) రాగా ఇతర సమస్యలు (64) దరఖాస్తులు మొత్తం 184 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలోడి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడ ఆర్డీవోకు విద్యార్థి సంఘం నాయకుల ఫిర్యాదు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రభుత్వ ఉద్యోగి ఆయన ఉపాధ్యాయుడు విద్యార్థి తండ్రి పై దాడి చేసిన సంఘటనపై సమగ్ర స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులను గుర్తించి కఠినంగా శాఖా పరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ కు విద్యార్థి సంఘం నాయకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై స్పందించిన ఆడియో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యార్థి సంఘం నాయకుడు భాస్కర్ తోపాటు రవీందర్ గౌడ్,పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రాపల్లి గ్రామానికీ చెందిన ఆశా కార్యకర్త గోల్లమందల పుళ్ళమ్మ (43) సోమవారం ఉదయం 4.30 గంటలకు మృతి చెందారు.రాపల్లి గ్రామ ఆశా కార్యకర్తగా పని చేస్తున్న ఆమెకు గుండెపోటు రావటంతో ఇంటివద్దే మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు.పుల్లమ్మకు ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు. ఆమె మరణం పట్ల ఆశా కార్యకర్తలు, సిబ్బంది,కాలనీవాసులు సంతాపం తెలియజేశారు.



## వీడీసీ నూతన కార్యవర్గం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని అంతంపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అమృత రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పిట్ల రాములు, కోశాధికారిగా రవీందర్ రెడ్డి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు అమృత రెడ్డి మాట్లాడుతూ.. అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# ఐక్య కార్మిక సంఘాల ధర్నాను విజయవంతం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయాల మేరకు జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలలో యూనియన్ లకు అతీతంగా కార్మికులు పాలుపంచుకొని, మద్దతు తెలుపుతూ, ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న జిఎం కార్యాలయం వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ కోరారు. ఏరియాలోని కాసీపేట 2 గనిలో ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొన్ని కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలకు రాకుండా, ఒంటరిగా పోరాటం చేస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, అన్ని యూనియన్లు ఏక తాటి పైకి వచ్చి, కార్మికులకు అవగాహన కల్పిస్తూ, నిరసనలు, ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనేలా చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిలో వాటాదారులుగా ఉంటూ, లాభాల్లో డివిడెంట్లు తీసుకుంటూ, కొత్త గనులు కేటాయించకుండా, వేలం పాటలను ప్రోత్సహించడం సరైన విధానం కాదని, ప్రభుత్వం తనవంతు బాధ్యతగా కొత్త గనులు కేటాయించి, సింగరేణికి భవిష్యత్తు ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఇప్పుడున్న గనుల జీవితకాలం 15 నుంచి 20 సంవత్సరాలు మించి ఉండవని, కొత్త గనులు రాకపోతే సింగరేణి భవిష్యత్తు ఏమిటని, సింగరేణిలో పెద్ద సంఖ్యలో యువకులు చేరుతున్నందున భవిష్యత్తులో కొత్త గనులు రాకపోతే వారిని బలవంతంగా సింగరేణి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తారన్నారు. సింగరేణి పరిరక్షణ కొరకు ప్రతి ఒక్క కార్మికుడు తన వంతు బాధ్యతగా పోరాటాలలో పాలు పంచుకొని, కేంద్ర ప్రభుత్వానికి నిరసన సెగలు తగిలేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలను, కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా బొగ్గు గనులు కేటాయించే అవకాశం ఉన్న, తన ఆదాయం కొరకు, వేలంపాటలు నిర్వహిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలైన కోల్ ఇండియా, సింగరేణి లను నిర్వీర్యం చేసేలా చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మూడోసారి అధికారం కట్టబెట్టినందుకు ప్రజలకు ఇచ్చే బహుమానం ఇదేనా అని ప్రశ్నించారు. రాష్ట్రం నుండి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణి కాపాడేలా కృషి చేయాలన్నారు. ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న జరుగు ధర్నాలో పెద్ద ఎత్తున కార్మికులు యూనియన్లకు అతీతంగా పాల్గొనాలని, ఇతర సంఘాల సైతం కలిసి వచ్చి, ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, సిఐటియు గని పిట్ కార్యదర్శి బుద్ధ సురేష్, నాయకులు ధనిశెట్టి సురేష్, కె రమేష్, విద్యాసాగర్, హనుమంతు, శివ, ప్రశాంత్, రాజ్ కుమార్, అనిల్, నాగరాజు, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సీసీ ఉపాధ్యాయుడిని సన్మానించిన పూర్వ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ కు 12వ బెటాలియన్ లో ప్రథమ అధికారిగా నియమితులయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణ లో 2007-2008 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గురువును పూర్వ విద్యార్థులు మెజీషియన్ సంతోష్, వడ్ల శ్రీనివాస్, నర్సింలు, గోపి, రమేష్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త గాజుల రాజేశ్వర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కోయగుట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ క్రియాశీల కార్యకర్త శ్రీ రాజరాజేశ్వర టు వీలర్ మల్టీ షో రూమ్ యజమాని గాజుల రాజేశ్వర్ కాలికి గాయమై ఆపరేషన్ కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సోమవారం గాజుల రాజేశ్వర్ ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి గాయానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని భగవంతుని ప్రార్థించారు. ఆయనతోపాటు కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తకొండ భాస్కర్, బాన్సువాడ మండల పార్టీ అధ్యక్షుడు మంత్రి గణేష్ ,బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ పెద్దపప్టోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి, స్థానిక నాయకులు తారాచంద్ ,అక్బర్, ఉన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త ముజీబ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి.



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చెందిన స్టైల్ టైలర్ దుకాణం యజమాని కాంగ్రెస్ కార్యకర్త ముజీబ్ కు నెల క్రితం ఓపెన్ హార్ట్ సర్జరీ ఆపరేషన్ కావడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే,ఏనుగు రవీందర్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. టెన్షన్ తీసుకోకుండా ప్రశాంతంగా ఉండాలని ఆయన సూచించారు.ఆయనకు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా వ్యక్తం చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తకొండ భాస్కర్ తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో...

### పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం..



టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

వీరశైవ లింగాయత్ ఎంప్లాయిస్ యూనియన్ బిచ్కుంద శాఖ ఆధ్వర్యంలో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పై వెళ్లిన లింగా యత్ సమాజ్ ఉపాధ్యాయులు- సంజయ్ కుమార్, అశోక్, లక్కవార సంగమేశ్వర్, బస్వంత్ కు శాలువాతో సత్కారం చేసి, మెమొంటోనీ బహుకరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాగనాథ్ మాట్లాడుతూ, పదోన్నతి ఇలాగే పొందుతూ, సమాజ అభివృద్ధికి పాటుపడాలని, దీనితోపాటు విద్యార్థులని,భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ లెక్చరర్ గంగాధర్, మన్మధ పటేల్,పద్మభూషణ్, రాజప్ప, ప్రకాష్, నాగనాథ్, విజయ, ప్రకాష్, హనుమంతరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు

**విద్యాశాఖ అధికారులు హేచ్చారించిన జీ.వో నెం 91 విరుద్ధంగా పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అమ్మకాలు**

**అధికారులకు చూపించే సర్టిఫికెట్స్ ఒకరివి...పాఠశాలలో బోధించేది మరొకరు...అర్హత లేని ఉపాధ్యాయులుతో విద్యా బోధన**

**కొన్ని ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ విద్యాశాఖ నుంచి అనుమతులు లేకుండానే హాస్టళ్ల నిర్వహణ**

**కొన్ని పాఠశాలలో అయితే పత్తలేని ఫైర్ సెఫ్టీలు ఆట స్థలాలు.**

**హడాలేతిస్తున్న అధిక ఫీజులు,భారంగా మారుతున్న పిల్లల చదువులు**

**ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు ఇష్టను సారంగా వ్యవహారిస్తునరాని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలు కనీస నిబంధనలు పాటించకుండా తమ సొంత ఎజెండాలను అమలు చేస్తున్నారన్నారు. పలు ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు అవలీలగా అనుమతులు ఇస్తుండడం,రెన్యూవల్ చేస్తుండడం విమర్శలకు తావిస్తోందని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెజార్టీ పాఠశా లలు నిబంధనలకు విరుద్ధంగా కొన సాగుతున్నావే కావడం విశేషం...కొన్ని ప్రైవేట్ పాఠశాలలో అయితే అనుమతి లేకుండానే హాస్టళ్ల నిర్వహణ ఉమ్మడి జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నుంచి ఎటువంటి అను మతులు లేకుండానే హాస్టళ్ళను నిర్వ హిస్తున్నారు. హాస్టళ్ల పేరుతో అదనపు ఫీజులను తీసు కుంటున్నారు.ప్రైవేట్ హాస్టళ్ల నిర్వహణకు పలు ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నపటికి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలు ఏమాత్రం పటించుకోవడం లేదని ఆయన అన్నారు. ఎటువంటి సౌకర్యాలు లేని భవనాలో హాస్టళ్ళను నిర్వహిం చడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారూ. నాణ్యమైన భోజనం,విద్యా,వైద్యం,రక్షణ తదితర వసతులు కల్పించాల్సి ఉన్నపటికి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలు ఏమాత్రం పటించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. అందుకని వెంటనే జిల్లా ఉన్నత అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులనూ కోరారు.

## పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు....



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్గా కాసుల బాలరాజ్ కి నియామక ఉత్తర్వులు రావడంతో సోమవారం బాన్స్వాడ పట్టణ కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాకాయలు కాలుస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు .ఈ సందర్భంగా బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, దానికి నిదర్శనమే కాసుల బాలరాజు కి కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ కాలేక్ , బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి డాక్టర్ దుద్దాల అంజి రెడ్డి , సీనియర్ నాయకులు ఎజాజ్ , మున్సిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్ , నందకిషోర్ , అమర్ చౌస్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా , అధికార ప్రతినిధి గుడాల నగేష్ , నార్ల ఉదయ్ , నార్ల రవీందర్ , దాసరి శ్రీనివాస్ , బుల్లెట్ రాజు, మాజీ వార్డ్ సభ్యులు జహీర్ గారు, గొల్ల వెంకన్న యాదవ్ , సీనియర్ నాయకులు షేక్ అజీమ్ , షాహబ్ , కొట్టంలో గంగాధర్ , మోహన నాయక్ ,బాన్స్వాడ పట్టణ మైనారిటీ అధ్యక్షులు అఫ్రోజ్ , మాజీ కోఆప్షన్ సభ్యులు బాబ అలీముద్దీన్ , మాజీ వార్డ్ సభ్యులు రైస్ , బిట్ల సూరి , హజారే శంకర్ ,మాన్నాన్ ,తాడుకోలు మాజీ సర్పంచ్ గంగుల గంగారాం , మోహన్ రెడ్డి , వనం గంగాధర్, దంతురం ,కాశిరాం , బరంగడిగి శ్రీనివాస్ , రాజు , మట్ట సాయిలు తదితర నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఘనంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో 75వ వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా సోమవారం నిర్వ హించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి .చిత్రపటకాన్ని పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు గురించి కొనియాడారు.ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి పనులను గుర్తు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి 108 ఎమర్జెన్సీ,రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయంబర్స్మెంట్, మైనారిటీస్ 4% పర్సెంట్ రిజర్వేషన్,బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారు. ఇలాంటి అనేక అభివృద్ధి పనులను చేశారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ కాలేక్ , బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి డాక్టర్ దుద్దాల అంజి రెడ్డి , సీనియర్ నాయకులు ఎజాజ్ ,మున్సిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్ , నందకిషోర్ , అమర్ చౌస్ ,మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా, అధికార ప్రతినిధి గుడాల నగేష్ , నార్ల ఉదయ్ , నార్ల రవీందర్ , దాసరి శ్రీనివాస్, బుల్లెట్ రాజు, మాజీ వార్డ్ సభ్యులు జహీర్ , గొల్ల వెంకన్న యాదవ్ , సీనియర్ నాయకులు షేక్ అజీమ్ , షాహబ్ , కొట్టంలో గంగాధర్ , మోహన నాయక్ ,బాన్స్వాడ పట్టణ మైనారిటీ అధ్యక్షులు అఫ్రోజ్ , మాజీ కోఆప్షన్ సభ్యులు బాబ అలీముద్దీన్ , మాజీ వార్డ్ సభ్యులు రైస్ , బిట్ల సూరి , హజారే శంకర్ ,మాన్నాన్ ,తాడుకోలు మాజీ సర్పంచ్ గంగుల గంగారాం , మోహన్ రెడ్డి , వనం గంగాధర్ , దంతురం కాశిరాం , బరంగడిగి శ్రీనివాస్ , రాజు , మట్ట సాయిలు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం





**ప్రతి శాఖ నుంచి ఇంటింటా ఇన్నోవేటర్ ఒక ఆవిష్కరణ తప్పనిసరిగా ఉండాలి**

**రూపొందించే ఆవిష్కరణ ఆర్థికపరమైన, సమర్థవంతమైన అందరి మెప్పు పొందేలా ఉండాలి**

**ఏ సమస్యపై మీరు పరిష్కారం కనుగొన్నారో వాటి పూర్తి వివరాలు 100 పదాలలో రాసి మాతో పంచుకోండి.**

**తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కు ఆ ఆవిష్కరణ పూర్తి వివరాలు పంపించగలరు.**

**తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ప్లాగ్షిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ ను జిల్లా కలెక్టర్ (పేరు) కరపత్రాలు ప్రారంభోత్సవం.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ అఫ్ వర్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ ను కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు ధరకాస్తు చేసుకునే సమయం వచ్చేసిందన్నారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ ఆరేళ్లగా విజయవంతంగా సాగుతోందని. 2019లో ప్రారంభించిన ఆ కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో దాగి ఉన్న ఆలోచనలు వెలికితీసి ఆవిష్కరణలుగా మార్చి సమాజంలోని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.ప్రతి ఏటా జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ఆవిష్కర్తలు, ఆవిష్కరణలను ఎంపిక చేసి బహుమతులు అందించే కార్యక్రమానికి ఈ ఏడాది ఆగస్టు 5 ఆఖరి తేదీ ప్రకటించింది అన్నారు.ప్రతి వ్యక్తిలో దాగి ఉన్న ఆలోచనలను వెలికితీసి.వాటిని ఆవిష్కరణలుగా మార్చి సమాజంలోని సమస్యలను పరిష్కరించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు.ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా విస్తృత ప్రేక్షకులను చేరుకునే దశగా మిగిలిపోతుందన్నారు.గ్రామీణ ఆవిష్కర్తలను సాధికారపరచడంపై దృష్టి సారించి,ఈ కార్యక్రమం 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని,3000లకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నమవ్వాలని మరియు 1 కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని చెప్పారు.ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరి చొప్పున - 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తుంది అన్నారు.ఇన్నోవేషన్ మిత్రాలుగా.మూడు నెలల కాలానికి (జులై-సెప్టెంబర్ 2024) ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసే ఈ మిత్రాలు, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు మరియు గ్రామీణ ప్రజలతో సహావిభిన్న వాటాదారులతో నిమగ్నవవడంలో కీలక పాత్ర పోషిస్తారు అని వివరించారు.ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో,గొప్ప ఆవిష్కరణలు అన్నింటికీ ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు 33 జిల్లాల్లోని స్థానిక కలెక్టరేట్లో ఆగస్టు 15వ తేదీన ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.మన చుట్టుపక్కల, ఇళ్లు, విద్యాలయాలు, వ్యవసాయం, ఇతర సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఆవిష్కరణలు చేయాలన్న .ఇప్పటికే ఉన్న వస్తువుల్లో కొన్ని మార్పులు చేర్చి కొత్త వాటిని కూడా రూపొందించవచ్చని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల విద్యార్థులు, గృహిణులు, రైతులు,వివిధ రంగాల్లో వారు ఎవరైనా పాల్గొనవచ్చు అని చెప్పారు మీ ఆవిష్కరణకు సంబంధించిన పూర్తి వివరాలు,ఆవిష్కరణ వివరాలు ఆరు వాక్యాలు మరియు రెండు నిమిషాల వీడియోతో పాటు,మీ పేరు, ఊరు, చదువు, వృత్తి, వయస్సు మరియు లింగం వివరాలు ఈ నెంబర్ కి o919100678543 వాట్సాప్ చెయాలని, ఈ ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ సమక్షంలో ఆన్లైన్లో ప్రదర్శింప బడతాయని ఈ క్రింది సమాచారం ఉండేలా చూసుకోండి: పేరు, వయసు,ఫోటో,వృత్తి,గ్రామం,మండలం,ఆవిష్కరణ పేరు,100 పదాలలో ఆవిష్కరణ వివరణ,ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్),ఆవిష్కరణ యొక్క విధులను ప్రదర్శించే రెండు వీడియోలు.మీ వివరాలు పంపించేందుకు ఆఖరి తేది ఆగస్టు 3,2024 గమ నించగలరని చెప్పారు ఇతర వివరాల కొరకు వాణి పి.ఆర్ మేనేజర్ తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు,డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు





# సింగరేణి పరిరక్షణకు కేంద్రం పెద్దపీట

**భూగర్భ గనులే దేశానికి శ్రేయస్కరం**

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి పరిశ్రమ పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కేంద్ర బొగ్గుల శాఖ మంత్రి గంగారపు కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలు సింగరేణికే కేటాయించాలని కోరుతూ, సోమవారం బిఎంఎస్, ఏఐటియుసి, ఐఎన్టీయూసీ నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి పరిశ్రమకు నూతన బొగ్గు గనులు వేలంపాటతో సింగరేణికే వచ్చే విధంగా కృషి చేస్తారని హామీ ఇచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆలోచన విధానం మూసివేసిన బొగ్గు గనులను తెరిపించి, బొగ్గు పరిశ్రమలలో భూగర్భ గనులతో వాతావరణ కాలుష్యం లేకుండా, మానవాళికి నష్టం జరగకుండా, బొగ్గును ఉత్పత్తి చేయాలని, భూగర్భంలో గనుల ద్వారానే దేశానికి శ్రేయస్కారమైన వాతావరణమని తెలిపారన్నారు. పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికుల పెన్షన్ విధానంలో సమూలమైన మార్పులకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. సింగరేణి అంశాలను చర్చించుటకు సింగరేణి పరిశ్రమలోని కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరుపుతామని, తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి పరిశ్రమ, కార్మికులు అంటే కేంద్ర ప్రభుత్వానికి అమితమైన ప్రేమని తెలిపారన్నారు. ఈసందర్భంగా ఒరిస్సా రాష్ట్రంలో సింగరేణి సాధించుకున్న నైని బొగ్గు క్షేత్రానికి సంబంధించి గత నాలుగు సంవత్సరాలు పెండింగ్లో ఉన్న అనుమతులను, మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 60 రోజుల్లో ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి తో మాట్లాడి పూర్తి చేసినందుకు కార్మిక సంఘాల నాయకులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నుండి మండ రమాకాంత్, పులి రాజారెడ్డి, ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ నాయకులు బి జనక్ ప్రసాద్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి కాసుల బాల్ రాజన్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమిస్తు ఉత్తర్వులు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది. ఈ సందర్భంగా హార్షం వ్యక్తం చేస్తూ బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బోయిని శంకర్ ఆధ్వర్యం లో కమప్ప చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు , నాయకులు కే కాంత్ రెడ్డి,అవారిగంగరం ,అరిఫ్ ,శశికాంత్, దొంతురం కాశీరాం, గోండ్ల శ్రీనివాస్, పుల్లెని పీరయ్య, పల్లికొండ సాయిబాబా,రఫీ,గోండ్ల రాజు, తోట ప్రభాకర్, ఆగిరి రావు దేశయు, దుంపల రాజు కొరిమే రఘు, మన్నాన్ లయక్, సత్యం, ప్రేమ్, కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీలో ఎలాంటి అవకతవకలు జరగలేదు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామ అభివృద్ధి కమిటీలో ఎలాంటి అవకతవకలు జరగాలేదని కమిటీ అధ్యక్షుడు శివలింగం అన్నారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ కు వినతిపత్రం సమర్పించారు. కొందరు కావాలని కుట్రపన్ని తమపై దుష్ప్రచారం చేస్తున్నారని, గ్రామ సభను ఏర్పాటు చేస్తే గ్రామ అభివృద్ధి కమిటీ ఆదాయ ఖర్చుల వివరాలను వెల్లడిస్తామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఎన్నో పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి. మద్దిచంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల సమీపంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలుగా మారిన నిరుపేద పిల్లలకు అనుభవ వైద్యుల సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో సేకరించిన పదివేల రూపాయల నగదును పిల్లలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కాదాసు శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోన గోవర్ధన్,సిహెచ్ పోశం,ఏ లక్ష్మణ్, సీనియర్ వైద్యులు జనార్ధన్,అడ్డూరు సాంబమూర్తి, మతిని ఖాన్,రామంచి తిరుపతి పాల్గొన్నారు.

## ప్యాకాట స్థావరం పై టాస్కోర్స్ దాడి..

## 5 గురు అరెస్ట్.. నగదు స్వాదినం..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసిన ఘటన వెలుగు చూసింది.వివరాలు ఇలాయున్నాయి. మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుచున్నారని రహస్యసమాచారం ప్రకారం,టాస్క్ ఫోర్స్ అధికారులు దాడిచేసి,5 గురిని అదుపోలోకి తీసుకొని, వారి దగ్గరన్న నగదు 14 వేల రూపాయలను,సెల్ ఫోన్స్ ను,స్వాదిన పరిచున్నామని,టాస్క్ ఫోర్స్ ఎ సి పి విష్ణుమూర్తి తెలిపారు. కార్యక్రమములో ఏసీపీ విష్ణుమూర్తి తోపాటు, సి ఐ పురుషోత్తం, హెడ్ కానిస్టేబుల్ లస్మన్న, రాజేశ్వర్, గజేందర్, అనీల్, ఆజామ్, తదితరులు పాల్గొన్నారు.

## తనయుని హత్య చేసిన తండ్రి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకనపల్లి గ్రామానికి చెందిన దేవా వినోద్ ను అతని తండ్రి దేవ మారాలు ఆస్తి తగాదాలతో తలపై పారతో కొట్టి, హత్య చేసిన సంఘటన సోమవారం జిల్లాలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే, దేవ మారాలు, బీరక్క లకు ఇద్దరు కుమారులు. వారికి ఆకనపెల్లి గ్రామంలో రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, పెద్ద కుమారుడు వినోద్ ఆస్తి తనకు పంచి ఇవ్వాలని తండ్రితో గొడవ పడేవాడు. ఈ క్రమంలో సోమవారం సైతం ఆస్తి పంచి ఇవ్వాలని గొడవ చేయగా, ఆస్తి పంచడానికి పెద్ద మనుషులను తీసుకొస్తానని మారాలు బయటికి వెళ్లి, వచ్చి, పెద్ద మనుషులు మధ్యాహ్నం వస్తారని తెలపగా, వినోద్ మరలా తండ్రితో గొడవపడ్డాడు. అనంతరం కొద్దిసేపటికి వినోద్ ఇంట్లో మంచం పై పడుకొని ఉండగా, ఇదే అదునుగా భావించి, వినోద్ ను చంపాలనే ఉద్దేశ్యంతో మారాలు దొడ్డిలో ఉన్న పార ను తీసుకొచ్చి, ఇంట్లో మంచంపై పడుకున్న వినోద్ తలపై గట్టిగా కొట్టాడు. వినోద్ అరుపు విని, లోపలికి వెళ్లి చూసిన వినోద్ తల్లి బీరక్క, రక్తం మడుగులో ఉన్న వినోద్ ను చూసి ఏమైందని మారాలు ను అడగగా తానే వినోద్ ను కొట్టానని చెప్పాడని తెలిపింది. బీరక్క వెంటనే వినోద్ ను ఆటోలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరీక్షించిన వైద్యులు వినోద్ చనిపోయాడని తెలిపారు. ఈ మేరకు వినోద్ తల్లి బీరక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అప్జలూద్దీన్ పరిశీలించి, వివరాలు సేకరించారు.

## జనక్ ప్రసాద్ నియామకం పట్ల ఐఎన్టీయూసీ శ్రేణుల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్ ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సోమవారం మంచిర్యాల పట్టణంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి శ్రేణులు మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, జనక్ ప్రసాద్ గత ఐదు దశాబ్దాల నుండి కార్మిక క్షేత్రంలో ఉంటూ, కార్మికుల పక్షాన పోరాడుతున్న ఏకైక నాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో సింగరేణి బొగ్గు గని కార్మికులు ఎన్నో హక్కులు సాధించుకున్నారని,కార్మిక క్షేత్రంలో కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను, చేసిన త్యాగాలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల బోర్డు సలహా మండలి చైర్మన్ గా జనక్ ప్రసాద్ ను నియమించడం హర్షనీయమని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కోటి 15 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులకు జనక్ ప్రసాద్ తప్పక న్యాయం చేస్తారని, వారి కనీస వేతనాల కోసం, శ్రమకు తగ్గ ఫలితం కోసం, ప్రభుత్వం పరంగా వారికి వచ్చే అన్ని సౌకర్యాల కోసం జనక్ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో వారికి తప్పక న్యాయం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఆయనకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర మంత్రులు దుద్ధిల శ్రీధర్ బాబు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వామి, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లకు, ముఖ్యంగా ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ)కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య జనక్ ప్రసాద్ పట్ల ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు తిరుపతి, చంద్రమోహన్, శ్రావణ్, సంపత్,మహేష్,ఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబి వలలో చిక్కిన ఎస్ఐ ఆనంద్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ సిజైన ఇసుక టిప్పర్ రిలీజ్ కోసం ఎస్సై ఆనంద్ గౌడ్ డబ్బులు డిమాండ్ చేయడంతో సదర్ బాధితుడు పూల గంగాధర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో సోమవారం ఏసీబీ అధికారులు వల పని పట్టుకున్నారు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు దొరికిపోయారు పోలీస్ స్టేషన్లో ఏసీబి సోదలు కొనసాగుతున్నాయి పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది



## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికుల సమ్మె నోటీసు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అలాగే గత 6నెలలుగా చెల్లించాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ జీపీ సిబ్బంది నేటినుండి సమ్మెలోకి దిగుతున్నట్లు గ్రామ పంచాయతీ సిబ్బంది, సీఐటీయూ నాయకులు ఎంపీడీఓ శంకర్ కు సమ్మెనోటీసును అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ జీపీ కార్మికులు మాట్లాడుతూ.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలో సమ్మె చేయాలని నిర్ణయించడం జరిగిందని ఈక్రమంలో 6నెలలుగా జీతాలు లేకపోవడంతో పాటు సమస్యలు పరిష్కరించడం లేదని అన్ని జీపీల కార్మికులు నేటి నుండి సమ్మె చేపట్టి నిరసనలు చేపట్టడం జరుగుతుందని.అంతే కాకుండా రాష్ట్రంలో అన్ని గ్రామపంచాయతీల్లో జీపీ కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు బకాయి అయ్యాయని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతన బకాయిల గ్రాంటును ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. అంతేకాకుండా జీపీ కార్మికుల, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరారు.లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని గ్రామపంచాయతీ కార్మికులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్ కుమార్, ఎల్లయ్య, స్వామి, ఆసిఫ్, రమేష్, గంగారాం, నాగరాజు, రాజమణి, లక్ష్మి, చిన్నమ్మ, బుదేవి, బుమవ్వ, గంగామణి, సులోచన, అనిత నాగమణి,రాధా, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి.. విద్యార్థులకు పండ్ల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కమటం జ్ఞాని దేవ కృప కిరణ్ సయ్యద్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్ఞాని మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం కృషిచేసిన మహనీయులను పేదల గుండెల్లో చిరకాలం నిలిచిపోయిన మహానుభావులను గుర్తించి వారి సంక్షేమ పథకాలు నిలిచిపోయిన మహనీయులని విద్యార్థులకు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ అంగన్వాడి సిబ్బంది రోజ హెలెన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ మహాసభలను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలోని శ్రీరాంపూర్ లో జూలై 14న నిర్వహించు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) 28వ ద్వై వార్షిక మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అనంతరం మహాసభ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాసభలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జెబిసిసిఐ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే, సిఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి, రాష్ట్ర బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి, సంఘటన కార్యదర్శి రామ్మోహన్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. బిఎంఎస్ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-07-2024


## సింగరేణి తోనే భావితరాలకు భవిష్యత్తు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సంరక్షణ మతోనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని, అటువంటి సింగరేణిని కాపాడుకోవాలని వివిధ కార్మిక సంఘాల నాయకులు,పలువురు సీనియర్ పాత్రికేయులు స్పష్టం చేశారు. సింగరేణి పరిధిలోని బొగ్గు వేలం ప్రక్రియపై పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో రెవల్యూషన్ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో కోల్ బెల్ట్ లోని వివిధ కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులతో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు, వక్తలు తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దశాబ్దన్నర కాలంగా కోల్ బెల్ట్ పరిస్థితి దినదిన గండంగా మారిందని, పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం ఈ ప్రాంత మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుండి ఎంతోమంది నాయకులుగా ఎదిగిన, ఇక్కడి యువకుల పరిస్థితి ఏమాత్రం మారలేదని ఆరోపించారు. సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలు సింగరేణికే ఇవ్వాలని ప్రచారం కోసం ప్రకటనలు చేయడమే తప్ప, సింగరేణి కోసం పోరాటం చేసేందుకు పాలకులు ముందుకు రాలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం జరిగిన ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో సైతం సింగరేణి ఊసే లేదని తెలిపారు. బొగ్గు బ్లాక్ ల ప్రైవేటుకరణను జటిలమైన సమస్యగా చూడాలని, సకల జనుల సమ్మె స్ఫూర్తితో, భవిష్యత్ తరాల కోసం, సింగరేణి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 135 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి ఉనికే లేకుండా చేయాలనుకునే ప్రభుత్వం కుట్రలు తిప్పి కొట్టేందుకు,, కోల్ బెల్ట్ ప్రాంత కార్మికులు, యువకులు కార్మిక సంఘాలు మరో ఉద్యమం జరిపేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు హనుమాండ్ల రమేందర్ అధ్యక్షత వహించగా, ఎండి మునీర్, పోతుల పరంధామ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు మిర్యాల రాజిరెడ్డి, ఓ రాజశేఖర్, నాగరాజు గోపాల్, అల్లి రాజేందర్, ఏ సారయ్య, కొమరయ్య, జి సంపత్, ఏ రవికుమార్, దుర్గం మల్లేష్, ఎండి జాఫర్, జి అంజయ్య, జైపాల్ సింగ్, జి రమేష్, ం రామయ్య, రామగిరి రామస్వామి, డి శంకర్రావు, జె శ్రీనివాస్, వి శివ, టి మల్లేష్, మహేందర్, గోదావరిఖని, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలోని కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు, రెవల్యూషన్ యూత్ సభ్యులు అనిల్ భగత్, అక్బర్, మంథని రాజశేఖర్, శ్రీనాథ్, నోముల కృష్ణ, జాఫర్ మర్రి దీపక్, రమాకాంత్, స్వామి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారమై ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులు, రాష్ట్ర ప్రజలపై ఉందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను వేల వేయకుండా, సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ, జులై 8 నుండి 13 వరకు సింగరేణిలోని అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్షలను నిర్వహించాలని పిలుపుమేరకు సోమవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు వారు ముఖ్య అతిథిగా హాజరై, దీక్ష శిబిరాన్ని, దీక్షలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేయాలని కుట్ర చేస్తుందని, అదే గనుక జరిగితే దేశ, రాష్ట్ర ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరమైతే రాష్ట్ర ప్రజలు అందరూ రాబోయే రోజుల్లో కూలీలుగా మారి, బతకాల్సి వస్తుందన్నారు. తెలంగాణ కొంగుబంగారమైన తల్లి లాంటి సింగరేణిని నమ్ముకుని ప్రత్యక్షంగా కొన్ని వేల మంది సింగరేణి ఉద్యోగులు, పరోక్షంగా కొన్ని లక్షల మంది సామాన్య ప్రజలు బ్రతుకుతున్న విషయం అందరికి తెలిసిందేనని, అలాంటి సింగరేణికి రావాల్సిన బొగ్గు గనులను వేలంపాట ద్వారా ప్రైవేట్ వ్యక్తులు కట్టబెడితే రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి, నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడిచిపెట్టి, సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మరో సకలజనుల సమ్మెకి రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేటి దీక్షలో ఏరియాలోని కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్, కేకే ఓసిపి, సివిల్ విభాగం, ఎస్ అండ్ పిసి, ఏరియా స్టోర్స్ కు చెందిన యూనియన్ నాయకులు, కార్యకర్తలు సుమారు 70 మంది దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, డి మనోహర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, నాయకులు పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, బానోతు నాగేశ్వర్ నాయక్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దివంగత మహానేత, వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆయన ఆశయాలు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ నందు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి, పూలమాల వేసి,కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి పెట్టి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ, వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి పార్టీ నాయకులను,కార్యకర్తలను ఒక తాటి మీదకు తీసుకొచ్చి,రాష్ట్రంలో ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంతో పాటు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు దోహదపడ్డారని గుర్తు చేశారు. ఆయన హయాంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఎవరికి వీలైనంత వారికి రిజర్వేషన్లు అమలు చేశారన్నారు.వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే ఉచిత విద్యుత్ ఫైల్ పై సాంకేతికం పెట్టడంతోపాటు, ప్రమాదంలో గాయపడిన వారిని, అనారోగ్య బారిన పడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు 108 అంబులెన్స్, ఇల్లు కట్టుకోలేని బీద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు,అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందేలా ఆరోగ్యశ్రీ కార్డు, పేద విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఫీజ్ రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో మహత్తర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి,సమర్థవంతంగా అమలు చేశారని



కొనియాడారు. అటువంటి మహానేత నేడు లేకపోవడం చాలా బాధాకరమైన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, సంక్షేమ పథకాలన్నీ అందరికీ అందుతాయని, ప్రజలు స్వేచ్ఛగా బతకాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడలి శ్రీనివాస్, జమాల్పూరి నర్సోజి, ఆవుల సాయికృష్ణ, ఏనుగుల బీరయ్య, శంకరయ్య, ముడారపు శేఖర్, సునార్కర్ రాంబాబు, జంగంపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్చిపోలేని నాయకుడు వైఎస్ఆర్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సంక్షేమంలో తనకు తానే సాటి అంటూ ప్రజలందరికీ అభివృద్ధి పలాలు అందించిన మరిచిపోలేని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని తూప్రాన్ నర్సాపూర్ రోడ్ లో జై హనుమాన్ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. సంక్షేమ సారథిగా ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ కే దక్కుతుందన్నారు. రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి ఉచిత విద్యుత్ని ప్రవేశపెట్టడంతోపాటు ఒకే దఫా రుణమాఫీ చేయడమే కాకుండా సాగునీటి రంగాన్ని బలోపేతం చేశారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించారన్నారు. పేద విద్యార్థులకు ఫీజ్ రీ ఎంబర్స్మెంట్ ప్రవేశ పెట్టి ఉన్నత విద్య కలను సాకారం చేశారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికి కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజవర్గం సేవాదళ్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆర్.ఎం.పి పీఎంపీ డాక్టర్స్అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్ బాయ్,గరిగె నర్సింగరావు ,పన్నీరు రాము,దొంతి సోమయాదగిరి,కుమ్మరి రమేష్, ఆకుల కుమార్, గజానంద్ నాగరాజ్, బొలేపోయిన మహేష్ యాదవ్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రంగు కార్డులతో వేధింపులను మానుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కార్మికులకు పసుపు, ఎరుపు రంగుల కార్డుల పేరిట వ్యక్తిగత మొబైల్ ఫోన్ లకు సమాచారం పంపుతూ, ఆందోళనకు గురి చేయడం సింగరేణి యాజమాన్యానికి సరికాదని, వెంటనే ఈ విధానాన్ని మానుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ సూచించారు. సోమవారం ఏరియాలోని కాసీపేట 2 గనిపై యూనియన్ గని పిట్ కమిటీ ఆధ్వర్యంలో గని మేనేజర్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాగరాజ్ గోపాల్, రాజేందర్ లు మాట్లాడుతూ, ఇలాంటి మెసేజ్లు పంపడం వలన కార్మికుడు ఆందోళనకు గురికావాల్సి వస్తుందని, వారి కుటుంబం దృష్టిలో ఏదో తప్పు చేసిన బాధతో సరిగ్గా విధులు నిర్వహించలేడని తెలిపారు. అదేవిధంగా ఈ మెసేజ్ లు పంపి, భవిష్యత్తులో విధుల నుంచి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారేమోనన్న అనుమానం కార్మికులకు కలుగుతుందని కలుగుతుందన్నారు. ఇప్పటికే సూపర్వైజర్ల కొరత వలన వారు ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నందున, సూపర్వైజర్లు సైతం మరింత మనోవేదనకు గురై, విధులకు గైర్హాజరు పెరిగే ప్రమాదం ఉన్నందని, యాజమాన్యం పునరాలోచించుకొని ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. కార్మికులకు కార్డులను పంపుతున్న యాజమాన్యం రక్షణ పరికరాలను సమయానికి ఇవ్వడం లేదని వేసవికాలంలో ఇవ్వాల్సిన మజ్జిగ ప్యాకెట్లు, చలికాలంలో ఇవ్వాల్సిన గరం కోట్లు,



సమయానికి ఇచ్చే బూట్లు, టూల్స్ ఇవ్వనందుకు ఎవరికి కార్డులు ఇవ్వాలని ప్రశ్నించారు. అదేవిధంగా పని స్థలాల్లో సరైన పరిస్థితులు కల్పించకపోవడం, అధికారుల తప్పిదాల వలన ప్రమాదాలు జరిగినప్పుడు పరిస్థితి ఏమిటన్నారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి బుద్ధ సురేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి డి సురేష్, నాయకులు కె రమేష్, విద్యాసాగర్, శివరాజ్ కుమార్, ప్రశాంత్, అనిల్, నాగరాజు, హనుమంతు, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి వేడుకలు

### ఘనంగా నివాళులర్పించిన పీసీసీ కార్యదర్శి కోఆప్షన్ సభ్యులు

### గాలి బాలాజీ

### మీ చిరు నవ్వు మాకు దూరమైనా మిరిచ్చిన దైర్యం మాతోనే ఉంది

### మీ అనురాగం ప్రేమ, మీరు ప్రేమతో పిలిచే “బాల”అనే పదం,

### ఈ గుండెల్లో పదిలం గాఉంది...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించిన పీసీసీ కార్యదర్శి కోఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ. ఈ సందర్బంగా గాలి బాలాజీ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చిరు నవ్వు మాకు దూరమైనా మిరిచ్చిన దైర్యం మాతోనే ఉంది. మీ అనురాగం ప్రేమ, మీరు ప్రేమతో పిలిచే “బాల”అనే పదం, ఈ గుండెల్లో పదిలం గాఉంది పెద్దాయన అని, ఆ నాటి జ్ఞపకాల ను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామారావు, ఫణింద్ర, మైకేల్, మక్దూమ్, పి ఆర్ నాయుడు, రంగస్వామి, లక్ష్మణ్ కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు...

# ఇంజనీరింగ్ కళాశాలలో యజమాన్యల దోపిడి దందాను ఆపాలి

### ఇంజనీరింగ్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.

### ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల తో ముఖాముఖీ...

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల తో ముఖాముఖీ కూకట్పల్లి లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ప్రెస్ రిలీజ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల దోపిడి దందాను ఆపాలి ప్రభుత్వం కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయవలసిన సీట్లు చెయ్యకముందే ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలల 06 లక్షల నుండి 15 లక్షల వరకు డొనేషన్ రూపంలో దోపిడీ చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ నుండి ఏ ఆదేశాలు రాకుండా ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ కోట పేరుతో సీట్లు భర్తీ చేస్తూ ఇంజనీరింగ్ విద్యని వ్యాపారంగా మార్చేసిన్నాయి అన్నారు. డొనేషన్ రూపంలో ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం పేద బడుగు బలహీన విద్యార్థుల దగ్గర్నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జేఎన్టిహెచ్ యూనివర్సిటీ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో అనేక సమస్యలు వెలువెత్తుతున్న యజమాన్యం మాత్రం సమస్యల్ని పరిష్కరించకుండా డబ్బులు దండుకుంటున్నాయి. కళాశాలలో ల్యాబులు కూడా సరిగా లేని కళాశాలలో అనేక ఉన్నాయి. పేద బడుగు బలహీన విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటే పూర్తి ఫీజులు కట్టి తీసుకోవాలని నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, జెఎన్టిహెచ్ యూనివర్సిటీ కళాశాలలో ఉన్న సర్టిఫికెట్స్ ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్స్ విద్యార్థులకు ఇచ్చేయాలని సర్కిలర్ విడుదల చేసిన ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం పట్టించుకోకుండా విద్యార్థులను తీవ్రంగా



ఇబ్బందులకు గురిచేస్తుంది అన్నారు. జేఎన్టీయూహెచ్ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పక్షంలో ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుబ్బు ,రఘు, దినేష్, నితేష్, చందు,నిఖిల్,శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు...

TIMES OF VARTHA (09-07-24)FF_times of varha main (13-2).qxd 7/9/2024 5:59 AM Page 8





# మావోయిస్టు నేత అరెస్ట్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**



మావోయిస్టు నేత మహమ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ అరెస్ట్ అయిన సంఘటన సోమవారం రాష్ట్రంలో, జిల్లాలోసంచలన రేపింది. పోలీస్ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, గత రెండు నెలల నుండి మావోయిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశం, సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పునర్నిర్మాణం కొరకు మావోయిస్టు పార్టీ సానుభూతిపరులు ఏరియాలో కరపత్రాలు విడుదల చేస్తున్నారని, దీనిపై పూర్తి విచారణ కొరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్రమంలో కొందరు వ్యక్తులు సికాస పునర్నిర్మాణం కోసం మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాలో సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ లు వారి సిబ్బందితో రామకృష్ణాపూర్, మందమర్రి ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేయమని ఉన్నత పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ లు సోమవారం ఆర్కే 1ఏ గని ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, నల్లటి బ్యాగ్ భుజానికి వేసుకున్న వ్యక్తి కనిపించాడని, అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా, అతడు అక్కడి నుండి పారిపోతుండగా, అతన్ని ఆపి, పట్టుకొని, అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీచేయగా, బ్యాగులో మావోయిస్టు పార్టీ డాక్యుమెంట్లు, వాల్ పోస్టర్లు, కరపత్రాలు కనిపించాయని పోలీస్ అధికారులు తెలిపారు. వెంటనే మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ కు సమాచారం అందించగా, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ వెంటనే రామకృష్ణాపూర్ కు చేరుకొని, పట్టుబడ్డ వ్యక్తిని విచారించారు. విచారణలో అతను మావోయిస్టు పార్టీకి చెందిన మహమ్మద్ హుస్సేన్(73), అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ మావోయిస్టునని, తండ్రి పేరు అంకూస్ అని ప్రస్తుతం జమ్మికుంట లోని పద్మశాలి వాడలో నివసిస్తానని తెలిపాడన్నారు. ఈ మేరకు అనంతరం పంచనామ నిర్వహించి, అతని బ్యాగులో ఉన్న మావోయిస్టు పార్టీ డాక్యుమెంట్లు, వాల్ పోస్టర్లు, కరపత్రాలు, అతని వద్ద ఉన్న మొబైల్ ఫోను అతని వద్ద నుండి సీజ్ చేసి, కస్టడిలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. హుస్సేన్ కు సుదీర్ఘకాలం మావోయిస్టులతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయన్నారు. జమ్మికుంటకు చెందిన మహమ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ 1978 నుంచి 1981 వరకు సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే 2 గనిలో జనరల్ మజ్దూర్ గా పనిచేసి, మావోయిస్టు భావజాలానికి ఆకర్షితుడై, సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి, మావోయిస్టు పార్టీల చేరి, వివిధ హెూదాలో పని చేస్తూ, మావోయిస్టు పార్టీ ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్ గా ఎదిగాడు. హుస్సేన్ సికాస వ్యవస్థాపక సభ్యుడిగా, సికాస సిఓ గా పనిచేశాడు. ఆ కాలంలో హుస్సేన్ పై వివిధ పోలీస్ స్టేషన్లో సుమారు 28 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇతను గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి, వచ్చాడు. చివరిసారిగా 2009లో జారండ్ రాష్ట్రంలో బొకారో జిల్లాలో అరెస్టయి 2013 వరకు జైలు జీవితం గడిపి,బయటకు వచ్చాడు. హుస్సేన్ కు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు చంద్రన్న, బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లు డబ్బులు పంపించి, కోల్ బెల్ట్ ఏరియాలో సికాస పునర్ నిర్మాణానికి కృషి చేయాల్సిందిగా ఆదేశించారు. అందులో భాగంగా 2020 సంవత్సరం నవంబర్లో క్యాతనపల్లి గ్రామానికి చెందిన గురజాల రవీందర్ ఇంటిలో సిసి మెంబర్లు అయిన వారణాసి సుబ్రహ్మణ్యం, వారణాసి విజయలక్ష్మి, మరికొంతమందితో సమావేశమైయ్యారు. ఆ సమావేశంలోని తీర్మానాలకు అనుగుణంగా మహమ్మద్ హుస్సేన్ కోల్ బెల్ట్ ఏరియాలో సికాస పునర్నిర్మానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఈ కేసులో హుస్సేన్ పై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నిందితుడిగా ఉన్నాడు.

## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**నివాళులర్పించిన అర్పించిన ఇంచార్జ్ బండి రమేష్,**

**బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బాలాజీ నగర్, అల్లాపూర్ డివిజన్లలో డివిజన్ అధ్యక్షులు కృష్ణరాజ్ పుత్ అల్లాపూర్ పివిజన్ అధ్యక్షులు మోయినుద్దీన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ప్రతాప్ రెడ్డి, విటల్ రెడ్డి, సుంకన్న, బండి సుధా, స్వరూప, ప్రకాష్ ముదిరాజ్, సునీల్ యాదవ్ ,జహంగీర్, రాయపాటి హరి, శ్రావణ్ ,జిబిన్, మారుతి, అక్బర్ ,శివా చౌదరి, రేష్మ, జమీర్ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, కార్యకర్తలు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహానేత వైయస్సార్‌కు ఘన నివాళులు..

**పార్టీలకతీతంగా తరలివచ్చిన నేతలు**

**వైయస్సార్ సంక్షేమ పథకాలను కొనియాడిన నేతలు**

**వేలాది మందికి అన్నదానం**

**వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తాం**

**కాంగ్రెస్ నేతలు బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, టి పి సి సి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం లక్ష్మయ్య, వైఎస్ అభిమాన సంఘం నాయకులు, శివారెడ్డి, నారాయణరెడ్డి, కటిక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చల్లా మధుసూదన్ రెడ్డి, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, అరవింద్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ ల సారథ్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు చేసిన సేవలు గురించి కొన్ని ఆదారు సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సంజీవరావు, మేకల మైఖేల్, సునీల్ యాదవ్, మేకల మైఖేల్, తమ్మినేని ప్రవీణ్, అబ్దుల్ బాకీ, పొడుగు అప్పారావు, పిడికిటి గోపాల్ చౌదరి, బొత్స మల్లేశ్వరరావు, మణి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న చింతకాని ఎస్ఐ



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

జగన్నాథపురం నుండి చింతకాని మార్గమధ్యంలో చెట్టుకు ఢీకొన్న వాహనదారుడు సకాలంలో స్పందించి మానవత్వాన్ని చాటుకున్న చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా .

## ఘనంగా ప్రజా వాగ్గేయకారుడు నిసార్ 4వ వర్ధంతి వేడుకలు..

**ప్రజాకళలను ముందు తరాలకు అందించటమే నిసార్‌కు నిజమైన నివాళి**

**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు బైరాగి మోహన్..**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**




ప్రజా వాగ్గేయకారుడు నిసార్ 4వ వర్ధంతిని ఆరుట్ల రామచంద్రారెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రజానాట్యమండలి అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్,శాంతి సంఘం నాయకులు కిషన్ రావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు బైరాగి మోహన్, రాష్ట్ర సిపిఐ నాయకులు ఏసురత్నాం,మండల కార్యదర్శి ఉమా మహేష్, తెలంగాణ ఉద్యమ కళాకారుడు మాపల్లె శంకర్,స్థానిక నాయకులు రషీద్,లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిసార్ నేడు మన మధ్యలో లేక పోయినా వారి సాహిత్యం ఎల్లవేళలా మనకు దిక్సూచి లా వుంటుందని, నిసార్ ఒక నిస్వార్థ ప్రజాసమస్యలపై తన కలాన్ని ఎక్కుపెట్టిన కవి,సమాజంలో ప్రతి ఒక్క వృత్తిలో ఉన్న సమస్యలను తన కలం ద్వారా తెలిపిన ఒక సర్వసాధారణమైన భాషలో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే విధంగా ఉంటుంది. నిసార్ తలచిన కులమత విద్వేషాలు లేని,దేశమిదొక దేశం యుద్ధం చేయని,ప్రజల ఆస్తులను రక్షణ ఉండాలని,ప్రపంచ శాంతికి నిరతం పయనించిన తన కాలానికి గాలానికి నిజమైన నివాళి ఇవ్వాలంటే వారి ఆశయాలను ముందు తరాలకు అందించటమే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదశి ప్రమీల,మండల కార్యదర్శి భాస్కర్,కృష్ణ,క్రాంతి కలా బృందం అధ్యక్షులు వెంకటా చారి,నాయకులు రాములు, బాబు, వంగరి సినివాస్,యాకుబ్,నర్సయ్య,సహదేవ్ రెడ్డి,హరినాథ్ రావు,సుధాకర్ గౌడ్, రాంచంద్రారెడ్డి, ఇమామ్,మహిళా సమాఖ్య అధ్యక్షులు హైమావతి, సైదమ్మ, బాపిరాజు, రాములు,సామ్యూల్, ముసలయ్య,తదితరులు సుమారు రెండొందల మంది నిసార్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**





అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ జన్మదినాన్ని పునస్కరించుకొని జారే ఆది నారాయణ రక్తదానం చేశారు. సోమవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని రక్తదానం చేశారు. ముందుగా వైయస్ రాజశేఖరరెడ్డి జయంతిని పునస్కరించుకొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు అభిమానులు ఓపెన్ టాప్ కారుపై ఎక్కించి పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు.. పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే తో కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతునికి ఆర్థిక సహాయం..

**మానవత్వం చాటుకున్న ఎస్సై**

**టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం**



సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయిపల్లి గ్రామానికి చెందిన పూజారి సైదులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ నేపథ్యంలో చివ్వెంలో వాస్తవుడైన లింగం రమేష్ ఎస్సై మిత్ర మండలి సభ్యుల కోరిక మేరకు అడిగిన వెంటనే రూ,5000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఎస్సై లింగం రమేష్ కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవడం యువతకు ఆదర్శం అన్నారు.

# గ్రామంలోని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

**అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**

**జిల్లా సీనియర్ నాయకులు సుంద్రు విజయ్**

**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**



గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు సుంద్రు విజయ్ అన్నారు. సోమవారం మద్దుకూరు గ్రామపంచాయతీ యతీ ప్రజలు గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను సుంద్రు విజయ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పోడు భూముల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పోడు భూముల వ్యవహారం గ్రామంలో గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనే అవకాశం ఉందని వెంటనే ఇరువురిని పిలిపించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే ఎంతోమందికి ఇండ్లు లేక అవస్థలు పడుతున్నామని ప్రభుత్వం నుంచి తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. పోడు భూముల సమస్యను అందరి సమక్షంలో పిలిపించి ఇరువర్గాలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఒకవేళ కుదరని పక్షంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మడివి పార్వతి, కే కళ్యాణి, పి నాగమణి, పి మంగమ్మ, ఎం రాము, ఎస్ వెంకటేశ్వర్లు, మన్నె వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
09-07-2024



# పేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్...

### జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు



**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**
పేదల గుండెల్లో చిరస్మరణీయుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు హాజరై, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదవాడు గొప్పవాడు కావాలి. రైతు రాజు కావాలని కలలుగని వాటిని సహకారం చేసిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ కే చెందుతుందన్నారు. ఆనాడు ఒంటి చేత్తో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి తెచ్చిన నాయకుడు వైయస్ఆర్ అని గుర్తు చేశారు. ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందించారని, అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువు అందించారన్నారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత వైఎస్ఆర్ కే దక్కిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, దేవాలయ చైర్మన్ మైదం బుచ్చి మల్లు, జిల్లా నాయకులు జక్కి గోపాల్, మండల నాయకులు గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి, నాంపల్లి శ్రీనివాస్,



గడ్డల పెద్ద శ్రీనివాస్, జోగుల పరుశరాములు, రాములు, సాతుపల్లి భాస్కర్, లెల్లెల యాకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు బానోత్ రవికుమార్ జన్మదిన వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు క్యాంప్ ఆఫీసులో తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బానోత్ రవికుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుక కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు దంపతులు బానోత్ రవికుమార్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ విద్యార్థి సంఘం ఎన్టీవిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్, టిఆర్ఎస్ నాయకులు గుగులోత్ రవి, మంగళంపల్లి కన్నా, ధారావత్ భాస్కర్ నాయక్, ములకల నరేష్, బుర్రాజు లింగన్న, చిత్తారి సోమన్న, రమేష్, సూర్య, విజయ్, బాదావత్ సురేష్, బానోత్ రాము, మాజీ సర్పంచ్ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదన్ని మట్టితో పుడ్పించిన నర్సింహాలపేట ఎస్.ఐ సతీష్

### ఎస్ఐకి గ్రామస్థుల అభినందనలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

గోలబోడకా తండా గ్రామ పంచాయితీ, ధన్ సింగ్ తండా నుండి నర్సింహులపేట మండలా నికి వచ్చే దారి గుంత పడి ప్రమాదకరం గా మారడం తో సామజిక మధ్యమాలలో వార్త రావడం తో స్పందించి అట్టి గుంతని జేసీబీ సహాయం తో దాదాపు 15 ట్రాక్టర్లు మట్టి పోసి పుడ్చడమైనది .ఈ కార్యక్రమంలో కృష్ణ , శ్రీనివాస్, రమేష్లు దగ్గర ఉండి పని చేయించడం తో గ్రామస్తులు ఎస్ఐ సతీష్ ను మరియు సిబ్బందిని అభినందించారు.





## రోడ్డుపై గుంతలు.. వాహనదారుల తంటలు

### ఆదమరిస్తే అంతే మరి.. తస్మాత్ జాగ్రత్త..

### పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**






ఇక్కడ కనబడుతున్న అలీసాగర్ ఎత్తిపోతల పథకం పంపుహౌస్ వద్ద ఇరుకుగా ఉన్న కల్వర్ట్ సైడ్ వాల్ వద్ద రోడ్డు గుంతలుగా మారడంతో ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై కెనాల్ వద్ద పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి.ఇది బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై అలీసాగర్ ఎత్తిపోతల పథకం పంపుహౌస్ వద్ద ఈప్రమాద గంటిక మనకు కనబడుతుంది. ప్రతీరోజు వందలాదిగా వాహనాలు రాకపోకలు సాగించే ఈరహదారిపై ఇలా లిఫ్ట్ వద్ద ఇరుకు రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఉండడం ఇరిగేషన్,రోడ్లు భవనాల శాఖల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. వాహనదారులు ఆదమరిస్తే ఆగుంతలో పడి ప్రమాదం చోటుచేసుకొంటు న్నాయి. అంతేకాకుండా లిఫ్ట్ వద్ద, సాటపూర్ గేట్,వద్దగల రోడ్డుపై ఇసుక చేరడంతో ద్విచక్రవాహన దారులు ప్రమాదాల భారిన పడుతున్నారు.ఇటీవల పదులలోపు ద్విచక్ర వాహనదారులు, ఆటో రిక్షాలు ఆ గుంతల్లో పడి ఆసుపత్రుల పాలయ్యారు.మరికొందరు స్వల్ప గాయాలతో బయటపడుతున్నారు.అధికారులు ఇకనైనా ప్రమాదాలు జరిగినంక చర్యలు తీసుకో నే బదులు జరగకముందే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు..

## మాయదారి రోగం.. మనసున పట్టనిస్తలేదు..!

### చికున్ గున్యాతో మంచం పట్టిన గట్టుమీది గ్రామాలు....



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
మంచానికే పరిమితం అవుతారొకరు... ఒకరు కాళ్ళనొప్పులంటే, మరొకరు కీళ్ల నొప్పులంటారు. రోజుకోరకంగా అంతు చిక్కకుండా రూపాంతరం చెందుతుంది మాయదారి రోగం. ఆకలెయ్యదు, తినాలనిపించదు. కాస్తతిన్నా కకావికాలం చేస్తుంది. మందుబిళ్ళ తోనే మనసున పడుతుంది.

### ఇంటిల్లిపాది ఒక్కటే మూలుగుడు :

బాన్సువాడ మండలంలోని హన్మజీపేట, కొనాపూర్, సాంగోజిపేట, ఖాదళాపూర్, వర్ని మండలంలోని కొన్ని గ్రామాలు మంచం పట్టాయి. చిన్నా చితకా, ముసలి ముతకా అంతా మంచానికే పరిమితమయ్యారు. మాయదారి రోగం నరాల మీద దాడి చేస్తోంది. కాలు చేయి ఆడడం లేదు. ఏమీ తినబుద్ధి కావడం లేదు. మందు బిల్లే సర్వ ఔషధం అవుతోంది.

### ఆరోగ్య శాఖకు అనారోగ్య జబ్బు

పల్లెలు మంచం పట్టి సుమారు మూడు మాసాలు కావొస్తున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గట్టుమీది పల్లెలంతా వ్యాధి బారిన పడినా స్పందించే నాథులే కరువయ్యారు. ఉన్న ఆసామి వేలల్లో ఖర్చు చేసుకుని రోగం నయం చేసుకుంటున్నారు కానీ, సామాన్యుడు మాత్రం నేలతోనే సహవాసం చేస్తున్నాడు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి పల్లెలకు ప్రాణం పోయాల్సిన అవసరం ఉంది.

## కాసుల బాలరాజుకు పుట్టినరోజు బహుమతిగా కార్పొరేషన్ చైర్మన్ పదవి

### నియామకం పత్రాలను అందించిన తెలంగాణ ప్రభుత్వం..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల బాలరాజ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆయనకు రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్గా నియమిస్తూ నియామకం పత్రాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గ ప్రముఖులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, అధిష్టాన ప్రముఖులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ, కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుకుంటూ, కార్యకర్తలను రక్షించుకుంటూ, ముందుకు వెళ్లిన నాయకులకు భవిష్యత్తులో మంచి రోజులు వస్తాయి అని అనడానికి తనకు కేటాయించిన కార్పొరేషన్ చైర్మన్ పదవి నిదర్శనమని అన్నారు. తన పైన నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ,ముఖ్య నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన శాయశక్తుల కృషి చేసి అప్పగించిన బాధ్యతకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గం లో అందరిని కలుపుకొని పోయి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గం చరిత్రలో మొట్టమొదటిసారిగా కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం అది తనకే దక్కడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ అధిష్టాన ముఖ్య నేతలకు, ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకొని, నిస్వార్థంగా పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేస్తే తప్పకుండా మంచి భవిష్యత్తు ఉంటుందని మరోసారి కాసుల బాలరాజు గుర్తు చేశారు.

### కాసుల బాలరాజ్ కు పలువురి అభినందనలు.. జన్మదిన శుభాకాంక్షలు..

తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్గా సోమవారం నియమకం పత్రాలను అందుకున్న కాసుల బాలరాజును పలువురు అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా పలువురు వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. బాన్సువాడ చరిత్రలో మొట్టమొదటిసారి నియోజకవర్గానికి కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో.. స్కిల్ యూనివర్సిటీ

(మొదటి పేజీ తరువాయి)..


ఏర్పాటుచేయాల్సి ఉంటుందని సమావేశంలో చర్చ జరిగింది. అయితే బోర్డు ఏర్పాటయ్యే వరకు సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని సీఎం నిర్ణయించారు. దీంతోపాటు యూనివరిటీలో ఏయే కోర్సులుండాలి, ఎలాంటి కరిక్యులమ్ అందుబాటులో ఉండాలనే విషయాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించాలన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు లభించేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులను నిర్వహించాలనే విషయాన్ని కూడా ముందుగానే అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా? ప్రభుత్వమే బాధ్యతలు చేపట్టాలా? లేదా మరేదైనా విధానాన్ని అనుసరించాలా? అనే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణుడైన కన్సల్టెంట్ను నియమించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ ఏర్పాటు వ్యవహారాల పర్యవేక్షణకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్ట్మెంట్గా ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి, ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్రంజన్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ చైర్మన్ సతీశ్రెడ్డి, భారత్ బయోటెక్ హరిప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్రెడ్డి, ఐ ల్యాబ్స్ చైర్మన్ శ్రీనిరాజు తదితరులు పాల్గొన్నారు.

### నేడు పాలమూరు ప్రాజెక్టులపై సీఎం సమీక్ష

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే ప్రజాప్రతినిధులతో రెండు దఫాలుగా మంత్రుల స్థాయిలో సమీక్షలు జరగ్గా.. మంగళవారం మహబూబ్నగర్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. సీఎం సమీక్ష ఏర్పాట్లపై సోమవారం జలసౌధలో మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, జూపల్లి కృష్ణారావు.. నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్పాటిల్తో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొత్తగా చేపట్టే, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల వివరాలను ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు.

## 16వ తేదీలోగా అఫిడవిట్లు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)..



అన్ని దస్త్రాలు ఇవ్వాలని నీటి పారుదల శాఖకు స్పష్టం చేసింది. తుది నివేదికలు ఇవ్వాలని విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు. ఈ మేరకు ఎన్డీఎస్ఏ ఛైర్మన్తో ఆయన మాట్లాడినట్లు సమాచారం. పుణేలోని సీడబ్ల్యూపీఆర్ఎస్కు కమిషన్ ఓ ప్రతినిధిని పంపి అధ్యయనం చేయించింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066